


దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE

College for Practical Exposure

MEC / CEC

B.Com / BBA

Coming soon @ Ameerpet

Beside Sarathi Studios



CA. China Masthan T

www.corporatecommerce.in

94188 66666



సంపుటి : 24 | సంచిక : 28 | ది. 26-3-2025 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం

- మాట ఇచ్చినట్టుగానే మంచి పాలన అందిస్తున్నాం
- 15శాతం వృద్ధితోనే స్వర్ణాంధ్ర-2047 సాధ్యం
- ప్రతీ అధికారి ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి
- గౌరవభావంతో సంక్షేమ పథకాలు అందించండి
- ఏప్రిల్ మొదటివారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్
- జిల్లాల కలెక్టర్ల తొలిరోజు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,మార్చి 25 (వార్తాప్రభ) :** విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిన పెట్టి, పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చినట్టుగానే... దానిని నిలబెట్టుకునేందుకు ఈ 9 నెలల పాలనలో కృషి చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లూ తమ విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లిందని, జరిగిన నష్టాన్ని రాష్ట్రం అధిగమించి అభివృద్ధి చెందేలా, ప్రజలకు సంక్షేమం అందించేలా చిత్తశుద్ధితో పనిచేయాలని ముఖ్యమంత్రి జిల్లాల కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలో మంగళవారం జరిగిన మొదటిరోజు కలెక్టర్ల సమావేశంలో మాట్లాడిన ముఖ్యమంత్రి... రానున్న రోజుల్లో ప్రజల కోసం, జిల్లా కోసం ఏం చేయాలనే దానిపై యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రజలపై మీ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, మీ పనితీరుతో వచ్చే ఫలితాలు వారిపై శాశ్వతంగా చూపిస్తాయని కలెక్టర్లను ఉద్దేశించి అన్నారు. 26 జిల్లాల కలెక్టర్ల పనితీరును నిరంతరం సమీక్షిస్తున్నామని చెప్పారు.

**ప్రజా సంక్షేమం మీ బాధ్యత :** సంక్షేమం ఫలాలు సక్రమంగా ప్రజలకు అందాలి. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం చివరిస్థాయి వరకు చేరాలి. ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలను దానం చేసినట్లు కాకుండా గౌరవభావంతో ఇవ్వాలి. ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలి. ప్రజలే ఫస్ట్ విధానంతో ముందుకెళ్లాలి. మీరు చేసే ప్రతిపనిని మేము సమీక్షిస్తున్నాం. పౌరులకు అందించే 22 సేవల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నాం. ఈ ప్రభుత్వం మా కోసమే పని చేస్తోందన్న నమ్మకం ప్రజల్లో కలిగించాలి.

**డీఎస్సీ మెగా నోటిఫికేషన్ :** ఏప్రిల్ మొదటి వారంలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తాం. పగడ్బంధీగా మెగా డీఎస్సీ నిర్వహించాలి. 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేయాలనే దస్త్రంపైనే మొదటి సంతకం చేశాం. పాఠశాలలు ప్రారంభించే సమయానికి నియామకాలు పూర్తవ్వాలి. గతంలో రాష్ట్రంలో ఒకేసారి 1.5 లక్షల టీచర్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిది. 80 శాతం ఉపాధ్యాయులను మా హయాంలోనే నియమించాం.

**విజన్ మనకు ఒక డైరెక్షన్ :** స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ లో 10 సూత్రాలు పొందుపరిచాం. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు ఉండాల్సిందే. జిల్లాలో విజన్ ఎక్జిక్యూటివ్ ఛైర్మన్‌గా కలెక్టర్ ఉంటారు. నియోజకవర్గాలకు ఎమ్మెల్యే ఛైర్మన్‌గా ఉంటారు. రాష్ట్రంలో రూ.55 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. రెండేళ్లలో ఈ ప్రాజెక్టులన్నీ పూర్తవ్వాలి. పర్యావరణ, ఇతర అనుమతులకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలి.

**పాలనకు ప్రజామోదం ఉండాలి :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అయింది. ఈ 9 నెలల్లో 3వ సారి కలెక్టర్లతో సమావేశం నిర్వహించుకుంటున్నాం. ప్రతి త్రైమాసికానికి ఒక సమావేశం పెట్టుకుని రాబోయే 3 నెలలు ఏం చేయాలో యాక్షన్ ప్లాన్ రూపొందించుకుంటున్నాం. అధికార యంత్రాంగం ప్రజలకు ఆమోదయోగ్యమైన పాలన అందించడానికి మీరు ప్రయత్నించాలి. గత ఐదేళ్లు రాష్ట్రంలో విధ్వంసమే జరిగింది. దీంతో ప్రజల్లో తీవ్రమైన అసహనం వ్యక్తమైంది. ఎన్నికల్లో కూటమికి 93 శాతం స్ట్రైక్‌రేట్ వచ్చింది. దీనికి కారణం విధ్వంస పాలనను ప్రజలు ఆమోదించలేదు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఆశలు కూడా ఎక్కువగానే పెట్టుకున్నారు.

**2027 కల్లా పోలవరం నిర్మాణం పూర్తి :** పోలవరాన్ని కేంద్ర సహకారంతో గాడినపెట్టాం. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. అమరావతి రాజధాని పనులు కూడా చేపట్టాం. ప్రపంచబ్యాంకు, ఏడీబీ వంటి సంస్థల నుంచి ఆర్థిక సాయం తీసుకుంటున్నాం. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌గా అమరావతి అభివృద్ధి చేస్తున్నాం. ప్రజలూ భాగస్వాములయ్యేలా చర్యలు ఉండాలి. నక్కపల్లి స్టీల్ ప్లాంట్ నిర్మాణంలోనూ ఈ తరహా మోడల్స్ చేపట్టాలి. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేయడం అమరావతితో ప్రారంభమైంది. అమరావతి రాజధానికి కొత్త రైల్వేలైన్‌తో పాటు, విశాఖ రైల్వేజోన్ సాధించాం.

**ప్రయాణం సాఫీగా సాగేలా రోడ్లు :** గత ప్రభుత్వం రోడ్ల మరమ్మతులను పట్టించుకోలేదు. ఎక్కడ చూసినా గోతులే ఉన్నాయి. అందుకే రూ.861 కోట్లతో 20 వేల కి.మీ మేర గుంతలు పూడ్చివేస్తున్నాం. దాదాపు 95 శాతం మేర పనులు పూర్తయ్యాయి. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునేవారికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇస్తున్నాయి. రాష్ట్రంలో 20 లక్షల సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నాం. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేశాం. రూ.4 వేల కోట్లతో 40 వేల పనులను పల్లె పండుగ కార్యక్రమం కింద ప్రారంభించాం. వాటర్ మేనేజ్మెంట్‌పై దృష్టి పెట్టాలి. మే నెలలో తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలు అందిస్తాం. స్కూళ్లు తెరిచేలోపు అమ్మఒడి అందజేస్తాం. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20వేలు అందిస్తాం.

**జీఎస్డీపీ పెరుగుదల తప్పనిసరి :** విజన్ అమల్లో రాజకీయ ఒత్తిడిలు తలెత్తకుండా జిల్లాలకు స్థానికేతర అధికారులను జిల్లా ప్లానింగ్ బోర్డు ఛైర్మన్‌గా నియమించాం. జిల్లాల్లో సంపద సృష్టికి ఏం చేయగలుగుతారో ఆలోచించాలి. జీఎస్డీపీ పెరుగుదల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి, ప్రభుత్వ ఆదాయం పెరుగుతంది, తద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు

- 7లో

**ఆదాయంతోనే సంక్షేమం సాధ్యం :** సంక్షేమం, అభివృద్ధి, స్వపరిపాలన అనే మూల స్తంభాలపైనే సుపరిపాలన ఆధార ఉంటుంది. పేదరికం పోయి ప్రజలు సంతోషంగా ఉండాలంటే సంక్షేమ కార్యక్ర మాల అమలు తప్పనిసరి. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలంటే తగినంత ఆదాయం రావాలి. అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే స్థిరంగా కొనసాగవు. గత ప్రభుత్వం రూ.9.74 లక్షల కోట్లు అప్పులు చేసింది. ఆ అప్పులు తీర్చాలి, వాటికి వడ్డీలు కట్టాలి.

**చాలా హామీలు నెరవేర్చాం :** అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక హామీలు నెరవేర్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫింఛన్‌లు రూ.4 వేలు ఇస్తున్నాం. రూ.200 ఉన్న పింఛన్‌ను 2014లో రూ.2 వేలు చేశాం. ఇప్పుడు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు ఒకేసారి పెంచాం. రూ.500 ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను రూ.3 వేలు చేశాం. దాన్ని మళ్లీ ఇప్పుడు రూ. 6 వేలకు పెంచాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైనవారికి మానవతా దృక్పదంతో రూ.15 వేలు ఇస్తున్నాం. ఇంతమంచి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు ప్రజలకు తెలియజేయాలి. అందుకే ప్రతినెలా 1వ తేదీన పేదల సేవలో కార్యక్రమం నిర్వహిస్తున్నాం.

**అన్నా క్యాంటీన్‌లు సందర్శించండి :** రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చ డానికి 204 అన్నా క్యాంటీన్‌లు నెలకొల్పాం. కలెక్టర్‌లు కూడా అన్నా క్యాంటీన్‌లను సందర్శించాలి. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్‌లు ఇస్తున్నాం. ఇచ్చినమాట ప్రకారం చెత్త పన్ను, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జీవో రద్దు చేశాం. గీత కార్మికులకు మద్యం షాపులు 10 శాతం కేటాయించాం. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేశాం. మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందిస్తున్నాం. బీసీ, ఎస్సీలకు ఇంటి నిర్మాణానికి రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు అదనంగా ఇస్తున్నాం. ఈ వేసవి కాలంలో వడదెబ్బ తగిలి ఎవరూ ప్రాణాలు కోల్పోకూడదు. ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ జాగ్రత్తలు సూచించాలి. ఎక్కడా తాగునీరు లేదనే మాట రాకూడదు.

## త్వరలోనే గవర్నర్ పోస్టులు.. టీడీపీకి-2, జనసేనకు-1 ..?



**విజయవాడ, మార్చి 25 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం త్వరలోనే గవర్నర్ పోస్టులను ప్రకటించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా ఐదు రాష్ట్రాల గవర్నర్‌లను మార్చనున్నట్టు తెలుస్తోంది. వీటిలో కర్ణాటక, తమిళనాడు, ఏపీ, ఒడిశా, ఢిల్లీ పేర్లు జోరుగా వినిపిస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో గవర్నర్ల పదవీ కాలం పూర్తి కావడం ఒక కారణమైతే.. కేంద్రంలోని కూటమి సర్కారుకు భాగస్వామ్య పార్టీలుగా ఉన్న జేడీయూ(నితీష్‌కుమార్), టీడీపీ(చంద్రబాబు), జనసేన(పవన్ కల్యాణ్)లనుంచి ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. దీంతో కొందరికి కాలం తీరకుండానే పక్కన పెట్టాలని కేంద్రం నిర్ణయించినట్టు జాతీయ మీడియాలో కథ నాలు వస్తున్నాయి. దీనిని బట్టి.. ఉత్తరాది రాష్ట్రాలైన ఢిల్లీకి ఏపీకి చెందిన నాయకులకు అవకాశం ఉంది. అదేవిధంగా ఒడిశాకు కూడా.. ఒక అవకాశం ఉంటుందని తెలుస్తోంది. ఇక, తమిళనాడుకు చెందిన మాజీ గవర్నర్ తమిళిసైని తిరిగి.. తెలంగాణకు కేటాయించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోందని జాతీయ మీడియా పేర్కొంది. గత ఏడాది జరిగిన ఎన్నికలకు ముందు ఆమె రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆమెకు ఎంపీ టికెట్ ఇచ్చారు. అయితే ఆమె ఓటమి తర్వాత.. ఇప్పుడు మరోసారి గవర్నర్ పదవిని ఇవ్వాలని కేంద్రం భావిస్తోంది. మొత్తంగా ఐదు స్థానాలను భర్తీ చేయాలని నిర్ణయించుకున్న దరిమిలా..(మరో రెండు అదనంగానే ఖాళీ చేస్తారని సమాచారం).. కూటమి పార్టీలకు ఖచ్చితంగా గవర్నర్ గిరీ దక్కడం ఖాయమని సమాచారం. దీనిలో టీడీపీకి ఒకటి లేదా.. రెండు సీట్లు, జనసేనకు ఒక సీటు దక్కుతుందని అంటున్నారు. టీడీపీ జాబితాకు వచ్చే సరికి.. యనమల రామకృష్ణుడు ఈ జాబితాలో ముందున్నారు. అయితే.. పార్టీలో ఆయనకు కొంత వ్యతిరేకత ఉన్న నేపథ్యంలో విజయనగరం జిల్లాకు చెందిన పూసపాటి అశోక్ గజపతి రాజు పేరు పరిశీలనలో ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రెండు సీట్లు దక్కితే.. అప్పుడు ఇద్దరికీ అవకాశం ఉంటుందని.. ఒకటే కనుక దక్కితే.. పూసపాటికి ఖాయమన్న చర్చ నడుస్తోంది. ఇక, జనసేనకు ఒక గవర్నర్ పదవి ఖాయమని గట్టిగా వినిపిస్తున్నమాట. బీజేపీ వాయిస్‌ను వినిపిస్తున్న పవన్‌ను మరింత ప్రోత్సహించే క్రమంలో కీలకమైన గవర్నర్ పదవిని అప్పగించడం ద్వారా.. కేంద్రం అడుగులు వేయాలని భావిస్తోంది. ఈక్రమంలో తమిళనాడుకు.. జనసేన నాయకుడిని నియమించే అవకాశం ఉందని సమాచారం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## పేదరిక రహిత ఏపీ సాధనే లక్ష్యంగా పీ4 కార్యక్రమం

- సంపన్నవర్గాలు నిరుపేద కుటుంబాలకు చేయూతనిచ్చేలా రూపకల్పన
- ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్



**అమరావతి,మార్చి 25 (వార్తాప్రభ) :** ఉగాది పండగ రోజున మార్గదర్శి- బంగారు కుటుంబం అనే వినూత్న కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించబోతున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ తెలిపారు. సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా ఆయన స్వర్ణాంధ్ర విజన్ 2047 విజన్ డాక్యుమెంటులో భాగంగా పీ4 కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జీరో పావర్టీ సాధనే లక్ష్యంగో పీ4 కార్యక్రమం రూపొందించామన్నారు. సమాజంలో ఉన్నతంగా ఉన్న 10 శాతం సంపన్న వర్గాలు సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేద కుటుంబాలను ఆదుకుని వారి అభ్యున్నతికొరకు స్వచ్ఛందంగా ముందుకొచ్చేవారి కొరకు రూపొందించిన కార్యక్రమమే మార్గదర్శి-బంగారు కుటుంబం అన్నారు. పేద కుటుంబాలను ఆదుకునే వారు మార్గదర్శిగా, ఆదుకోబడిన పేద కుటుంబాన్ని బంగారు కుటుంబంగా పరిగణించడమవుతుందన్నారు. ఇప్పటికే 1.28 కుటుంబాలను సర్వే చేసి అందులో పేదరికంలో ఉన్న 30 లక్షల కుటుంబాలను గుర్తించా మని, వీటిలో ఆదుకోదగ్గ కుటుంబాలను 28 లక్షల కుటుంబాలను గ్రామసభల ద్వారా గుర్తించామన్నారు. మార్గదర్శి-బంగారు కుటుంబం అనేది ప్రభుత్వ పథకం కాదని, ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమమని, ప్రజలకు ఈ విషయంలో అవగాహన కల్పించాలన్నారు. ఉగాది రోజున ఈ బృహత్తర వినూత్న కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నామని, ఈ కార్యక్రమం విజయవంతమయ్యేలా జిల్లా కలెక్టర్లు సహకారం అందించాలని కోరారు.

**పీ4 స్వర్ణాంధ్ర సొసైటీ..** బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడానికి ముందుకొచ్చేవారి కొరకు పీ4 స్వర్ణాంధ్ర సొసైటీ ఏర్పాటు చేసిన ఒక పోర్టల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందులో ఎవరైనా సరే లాగిన్ అయి వారు ఒక కుటుంబాన్ని ఎలా ఆదుకోవాలనుకుంటున్నారో ఎలా దత్తత తీసుకోదలచుకున్నారో అందులో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ సొసైటీలను రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గం, సచివాలయ స్థాయిలో కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## ఒకే దేశం-ఒకే ఎన్నిక.. జేపీసీ గడువు పొడిగింపు..!



**న్యూఢిల్లీ ,మార్చి 25 (వార్తాప్రభ) :** ఒకే దేశం-ఒకే ఎన్నిక కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని పొడిగించేందుకు లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలిపింది. కమిటీ పదవీకాలం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి వారం తొలి రోజు వరకు ఉండనున్నది. ఉమ్మడి పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ పీపీ చౌదరి లోక్‌సభలో కమిటీ పదవీకాలాన్ని పొడిగించే తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టగా.. వాయిస్ ఓటు ద్వారా ఆమోదించారు. రాజ్యసభ నుంచి కొత్త సభ్యుడికి కూడా పార్లమెంటరీ కమిటీలో స్థానం కల్పించినట్లు లోక్‌సభ సెక్రటరీ జనరల్ సభకు తెలిపారు. వైఎస్సార్‌సీపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.దాంతో 39 మంది సభ్యుల కమిటీలో ఓ పోస్టు ఖాళీ కావడంతో కొత్తగా సభ్యుడికి చోటు కల్పించారు. దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం విధితమే. ఈ బిల్లు భారత రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగించేలా ఉందని.. జేపీసీకి బిల్లును పంపాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. దీంతో 39 మంది ఎంపీలతో జేపీసీ కమిటీ ఈ బిల్లును అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోక్‌సభ 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది ఎంపీలు సభ్యులుగా ఉన్నారు. కమిటీకి బీజేపీ ఎంపీ పీపీ చౌదరి నేతృత్వం వహిస్తున్నారు.మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, పురుషోత్తం రూపాలా, మనీశ్ తివారీ, ప్రియాంక గాంధీ, బన్సూరి స్వరాజ్, సంబిత్ పాత్రాతో పాటు పలువురు కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ కాల పరిమితి ఏప్రిల్ 4 తో ముగియనున్నది. బిల్లుపై ఇంకా చర్చించాల్సిన అవసరం ఉందని సంబంధిత అధికార వర్గాలు తెలిపాయి. ఈ విషయంలో ఇప్పటికే న్యాయ నిపుణులతో కమిటీ చర్చలు జరిపింది. సుప్రీంకోర్టు మాజీ సీజేఐలు జస్టిస్ యూయూ లలిత్, జస్టిస్ రంజన్ గొగోయ్, ప్రముఖ న్యాయవాది హరీశ్ సాల్వే, ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏపీ షా లు కమిటీ ఎదుట హాజరై అభిప్రాయాలను తెలిపారు.


### గ్రామ పంచాయితీ కార్యాలయం - సిహెచ్ మాధవరం

### జి.కొండూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా

**టెండరు ప్రకటన**

తేది. 24.03.2025.

ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, సిహెచ్ మాధవరం గ్రామ పంచాయితీ నందు ఈ దిగువ నుదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు అనగా ది.01-04-2025 నుండి 31-03-2026 వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది. 28-03-2025 మధ్యాహ్నం 12.00 గంటల వరకు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయ పనివేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ. సంఖ్య | పని పేరు | కాలము | టెండరు ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య పనులు -1 | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | 1x500/- |
| 2) | ట్యాంకు ఆపరేటర్ - 1 | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | 1x500/- |
| 3) | వీధి దీపముల నిర్వహణ - 1 | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | 1x500/- |

నోట్ :-

1. గతంలో గ్రామ పంచాయితీలో పని చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడును.
2. పంచాయితీ నిధులు నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- బాణావతు సరస్వతి, సర్పంచ్, గ్రామ పంచాయితీ, చెరువు మాధవరం, జి.కొండూరు మండలం.

సం/- యం.ఝాన్సీరాణి, కార్యదర్శి, గ్రామ పంచాయితీ, చెరువు మాధవరం, జి.కొండూరు మండలం.



### పబ్లిక్ నోటీసు

ఇందు మూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునదేమనగా, నా క్లయింట్ శ్రీమతి పల్లి కుమారి, భర్త: శ్రీనివాసరావు వారి తరుపున తెలియజేయునదేమనగా నా క్లయింట్ అడ్రస్ ప్లాటు నెం.1946, న్యూరాజీవ్‌నగర్, పాయకాపురం, విజయవాడ జిల్లారిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, నెం.2042/2006రుగా రిజిష్ట్రీ కాబడిన సేల్‌డీడ్ ఒరిజినల్ దస్తావేజుతో పాటు ఇతర కాగితాలు కృష్ణానది వరదల కారణంగా పాడైపోయినవని తెలియజేస్తున్నాము. పైన తెలిపిన డాక్యుమెంటు ఇందుకు భిన్నంగా ఎవరికి తాకట్టు పెట్టుటగానీ, మరియు ఏ విధమైన అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగి ఉండలేదని యిందుమూలంగా తెలియజేయుటమైనది.


ఇట్లు

సిహెచ్.రవి కిరణ్, అడ్వకేట్, విజయవాడ

సెల్: 98854 96999


## ఐటీ, అడ్వాన్స్ కోర్సుల్లో నైపుణ్యాభివృద్ధికి సిస్కోతో ఒప్పందం

- మంత్రి నారా లోకేష్ సమక్షంలో
- ఒప్పందం ద్వారా 50వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ



**అమరావతి,మార్చి 25 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య (డిగ్రీ, ఇంజనీరింగ్), వృత్తివిద్య అభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఐటి, అడ్వాన్స్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రఖ్యాత ఐటి సంస్థ సిస్కో, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నడుమ ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షాన ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సిస్కో విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరించడానికి నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, AI వంటి రంగాలలో అత్యాధునిక కంటెంట్‌ను అందిస్తుంది. అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించనుంది. ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. ఏ కోర్సుల్లో శిక్షణ అందించాలో ఉన్నత విద్యాశాఖ నుంచి ప్రాధాన్యతల ఆధారంగా కోర్సుల జాబితాను ఖరారు చేస్తారు. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించే విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్యను ప్రోత్సహించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. ఈ ఒప్పందం ద్వారా 50వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధికి సిస్కో శిక్షణ అందించనుంది. నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడం, ఉపాధిని పెంపొందించడమే ఈ సహకారం లక్ష్యం. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్య సామర్థ్యాన్ని పెంపొందించేలా సిస్కో వర్చువల్ విధానంలో NetAcad పోర్టల్ ద్వారా స్వీయ-అభ్యసన, బోధకుల నేతృత్వంలో ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్ ప్రాక్టికల్ ఎక్స్ పీరియన్స్ కోర్సుల్లో శిక్షణ ఇస్తుంది. విద్యార్థులకు ఆయా సంస్థల డిమాండ్ ఆధారిత కోర్సుల్లో శిక్షణా కార్యక్రమాలను డిజైన్ చేస్తారు. మారుతున్న సాంకేతికలకు అనుగుణ ంగా ముందస్తు అవసరాలకు సరిపడా సైబర్ సెక్యూ రిటీ, డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్న ఏపీ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. స్వీయ-అభ్యసన (సెల్ఫ్ లెర్నింగ్) కోర్సుల్లో అవగాహన పెంచడం, విద్యార్థు లను ప్రోత్సహించడం ముఖ్యోద్దేశం. వివిధ ప్రభుత్వ విభాగాల్లో అవసరాలకు అనుగుణంగా లెర్నర్ పార్టి సిపేషన్, కాంపిటిషన్స్, ఫ్యాకల్టీ ట్రైనింగ్, వర్క్ షాప్స్ నిర్వహణ వంటివి ఏపీఎస్ఎస్ డీసీ చేపడుతుంది.


**IN THE COURT OF THE VII[th] ADDL DISTRICT JUDGE AT VIJAYAWADA**

MVOP : 232/2022

Between :

**Kondi boyana Kasturi Jyothi** ------Petitioner

And

**Obinani Venkata Krishna and Others** ------Respondents

**R2 :** Vadde Babu Rao S/o Bushaiah Bus owner R/o 2-92/1 Ashok Nagar Colony, Bhadrachalam, Telangana.

పై నెంబరు పిటీషనును పిటీషనర్‌కు రోడ్డు ప్రమాదంలో తగిలిన గాయములకు నష్టపరిహారం కోరుతూ దాఖలు చేయగా సదరు 2వ రెస్పాండెంటు అయిన మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారి ఎదుట ది.27-03-2025 న వాయిదా అయిఉన్నది. ఆ రోజు ఉ॥ 10.30ని॥ లకు మీరు గాని మీ లాయరు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షంగా తీర్మానింపబడును.

**(BY COURT OF ORDER)**

**ఐ.మురళీ కృష్ణ ధర్** MA., LLM

న్యాయవాది, విజయవాడ.

సెల్ : 9246474096

## ప్రభుత్వ ప్రైవేటు ప్రజల భాగస్వామ్యం పి4 ప్రగతి అభివృద్ధిలు లక్ష్యం



విస్సన్నపేట,మార్చి 25 (వార్తాప్రభ) : స్థానిక మండల కేంద్రంలో పేదరిక నిర్మూలన పి 4 అవగాహన గ్రామసభ కార్యక్రమం గ్రామ సచివాలయం 1 ప్రాంగణంలో సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వ ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యం పి(4) తో ప్రతి ఇంటికి అభివృద్ధి ప్రతి జీవితానికి ప్రగతి సాధించుకునేందుకు పరమపద సోపానమే ఈ పథకం అని గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు తెలిపారు. ఎంపీడీవో చిన్నరాట్లు మాట్లాడుతూ వెరిఫికేషన్ కి వెళితే తగు సమాచారాన్ని కొందరు ప్రజలు చెప్పేందుకు సుముఖంగా లేరని ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యంగా అట్టడుగు స్థాయిలో ఉన్న వారిని గుర్తించేందుకే సర్వే జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిఎం వసఖుర్తి రాజేష్, ఇన్చార్జి ఈవో పిఆర్డి హరికృష్ణ కుమార్, ఎంపీటీసీ గద్దల మల్లయ్య, వైసిపి నాయకులు కోటేశ్వరరావు సాదుపాటి ,టీడీపీ నాయకులు అనుపత్రి కమిటీ డైరెక్టర్ మురుగుల ప్రసాద్, పలగాని వెంకటేశ్వరరావు, పి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో... పిఠాపురం రూరల్ ఎస్సై



పిఠాపురం,మార్చి 25 (వార్తాప్రభ) : పిఠాపురం రూరల్ ఎస్సై గుణశేఖర్ రూ. 20,000/- లంచం తీసుకుంటూ.. ఏసీబీకి చిక్కడం చర్చనీయాంశంగా మారింది. పిఠాపురం మండలం దొంతమూరు గ్రామానికి చెందిన కిల్లాడి దుర్గాప్రసాద్, సానబోయిన గంగరాజు అనువారు నుండి రూ. 20,000 లంచం తీసుకుంటూ రూరల్ ఎస్సై ఎల్. గుణశేఖర్ మరియు అతని వ్యక్తిగత డ్రైవర్ శివ ఎసిబి అధికారులకు చిక్కారు. అవినీతి నిరోధక శాఖ డి.ఎస్.పి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో... ఎసిబి సిబ్బంది పక్కా సమాచారంతో దాడి చేయగా లంచం తీసుకుంటూ రూరల్ ఎస్సై గుణశేఖర్ అధికారులకు పట్టుబడ్డారు. జరిగిన సంఘటనపై కాకినాడ అడిషనల్ ఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ శాఖపరమైన విచారణ చేపట్టారు.

## విద్యుత్ స్తంభాల కొరకు వినతి పత్రం

- గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు



విస్సన్నపేట,మార్చి 25 (వార్తాప్రభ) : స్థానిక మండల కేంద్రంలో డాక్టర్ జగ్జీవన్ రావు నగర్ తో పాటు పలు ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలు కొరత ఉన్నదని స్తంభాల కొరకు ఇఆర్వో కార్యాలయంలో గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. విరిగిన స్తంభాలు మార్చుటకు, వేలాడే వైర్లు ఉన్నచోట్ల అదనపు స్తంభాలు, లైన్ ఎక్స్టెన్షన్ స్తంభాలు కొరకు విజ్ఞప్తి చేయడం జరిగిందని అన్నారు.

## వాసవీ ఇంజనీరింగ్ కళాశాలలో 21 మంది ప్రాంగణ ఎంపికలు



పెదన,మార్చి 25 (వార్తాప్రభ) : పెదన మండలం నందమూరు గ్రామంలోని శ్రీ వాసవి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో 21 మంది ఎంపికయ్యారు. హైదరాబాద్ కు చెందిన ఫాక్స్ కాన్ ఇంటర్ కనెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆవిష్కార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు ఈ ఎంపికలు నిర్వహించాయి.వీరిలో ఐదురికి రెండు లక్షల 16 వేలు 16 మందికి 2.40 వేలు వార్షిక వేతనంగా నిర్ణయించారు. ఈ అవకాశం పొందిన విద్యార్థులను కళాశాల చైర్మన్ గుడివాడ ప్రసాద్ సెక్రటరీ తాడేపల్లి మెహర్ బాబా కరెస్పాండెంట్ కాకి కుమార్ బాబు డైరెక్టర్లు దొనపాటి బాబా తమ్మన సాయిబాబా ప్రిన్సిపాల్ ప్రసాద్ అధ్యాపకులు సిబ్బంది అభినందించారు.



ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం, చెవుటూరు గ్రామంలోని ప్రధాన డ్రైనేజీలో పూడికను తొలగిస్తున్న దృశ్యం
-జి.కొండూరు,మార్చి 25 (వార్తాప్రభ) :

# త్వరలోనే ఏ పి లో అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ!

- పొట్టిశ్రీరాములు యూనివర్శిటీ కూడా
- సిబ్బందికి పెండింగ్ జీతాలకు పరిష్కారం చూపుతాం
- నిరుద్యోగసమస్య రూపుమాపుతాం
- సి ఎం చంద్రబాబు హామీ



అమరావతి,మార్చి 25 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు ఓపెన్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వీటి ఏర్పాటుపై త్వరలోనే ఉన్నత స్థాయి సమావేశ నిర్వహించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధుమూర్తి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఓఎస్డి డాక్టర్ వెలగా జోషితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు ఉన్నత విద్యా మండలి చైర్మన్ గా అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి ముఖ్యమంత్రికి ప్రొఫెసర్ మధుమూర్తి ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు ఓపెన్ యూనివర్సిటీలలో పనిచేసే సిబ్బంది జీతాల సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. యూనివర్సిటీలలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడం, యువతకు ఉపాధి కల్పించే కొత్త కోర్సులను ప్రవేశ పెట్టడం వైపు దృష్టి సారించాలని ఉన్నత విద్యా మండల చైర్మన్ కు ముఖ్య మంత్రి సూచించారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న పారిశ్రామికవేత్తలతో కలిసి విద్యారంగాన్ని ఉపాధి అవకాశాల దిశగా ఎలా తీర్చిదిద్దాలో తగిన సూచనలు, సలహాల కోసం విస్తృత స్థాయి సమావేశాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. దీనికి తగిన విధంగా సిలబస్ను రూపొందించి నిరుద్యోగ సమస్యను నివారించడానికి తగిన కార్యాచరణ రూపొందించాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధుమూర్తికి ముఖ్యమంత్రి ఆదేశించారు. త్వరలోనే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి తగిన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. విదేశీ యూనివర్సిటీలు ఆంధ్రప్రదేశ్కు వచ్చి స్థానికంగా ఉండే యువతకు నాణ్యమైన ఉపాధి కల్పనా దిశగా విద్యను అందించే ఏర్పాట్లను చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఈ దిశగా ఉన్నత విద్యా మండలి కూడా చొరవ తీసుకుని ముందుకెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. నిరుద్యోగ సమస్య లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ను తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు వెళుతుందని, ఈ దిశగా రాష్ట్రంలో ఉన్న పారిశ్రామికవేత్తలు అందరూ ప్రభుత్వంతో కలిసి ముందడుగు వేయడానికి సిద్ధంగా ఉన్న విషయాన్ని ఉన్నత విద్యా మండలి చైర్మన్ కు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ దిశగా ఉన్నత విద్యా మండలి కూడా యు వతరానికి కావలసిన కొత్త కోర్సులు, ఉపాధి కల్పించే కోర్సులకు రూపకల్పన చేసి అందించాల్సిన బాధ్యత ఉన్నత విద్యా మండలం మీద ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. త్వరలోనే వీటన్నిటి పైన ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

## సముద్ర తాబేళ్ల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వరప్రసాద్





కాకినాడ,మార్చి 25 (వార్తాప్రభ) : సముద్ర తాబేళ్ల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.ఎస్.ఆర్ వరప్రసాద్ అన్నారు. నాడు హెూప్ ఐలాండ్ నందు వన్యప్రాణి సంరక్షణ విభాగం కోరంగి రేంజ్ ఆధ్వర్యంలో సముద్ర తాబేళ్ల పిల్లలు సముద్రం లోకి విడుదల కార్యక్రమాన్ని బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ఎకో క్లబ్ విద్యార్థులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. సముద్ర తాబేళ్ల పునరుత్పత్తికి కాకినాడ జిల్లా వన్యప్రాణి సంరక్షణ విభాగం అధికారులు హెూప్ ఐలాండ్ నందు హేచరీలను ఏర్పాటు చేసి సంరక్షణను, పునరుత్పత్తి కి కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.ఎస్.ఆర్ వరప్రసాద్ మాట్లాడుతూ సముద్ర తాబేళ్లు పర్యావరణ నేస్తాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ పర్యావరణ గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి.పిల్లి గోవిందరాజులు, శ్రీదేవి సముద్ర తాబేళ్ల పై నిర్వహించిన పప్పెట్రీ అందరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో చేయూత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎమ్. రవికుమార్, అటవి శాఖ సిబ్బంది ఎస్.వీరభద్రరావు, కె.సిద్ధార్ద్, సి.హెచ్.ధనలక్ష్మి, కె.మహేష్, షేక్ సుభాని, డి.మహేష్ బాబు, ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 107 మంది బాలికలకు మలబార్ గోల్డ్ స్కాలర్ షిప్స్

- పంపిణీ చేసిన ఎమ్మెల్యే వనమాడి





కాకినాడ,మార్చి 25 (వార్తాప్రభ) : ప్రముఖ వ్యాపార సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మాతృసంస్థ మలబార్ గ్రూపు, 2024-2025 విద్యా సంవత్సరానికి, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో బాలికలకు విద్యా స్కాలర్ షిప్ లను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ స్మార్ట్ సిటి ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి జి జి కే నూకరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే. వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఏడాది భారతదేశ వ్యాప్తంగా 21వేల మంది బాలికల విద్యకు మద్దతుగా రూ.16 కోట్లను మలబార్ గ్రూపు కేటాయించిందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలోని 142 కళాశాలల్లో చదువుతున్న 1,928 మంది బాలికల విద్యకు మద్దతుగా ఈ స్కాలర్షిప్ కార్యక్రమానికి గాను రూ.1.67 కోట్లు కేటాయించిందన్నారు. కాకినాడ షోరూంకు చెందిన 107 మంది విద్యార్థులు, రూ.10 లక్షల రూపాయల విలువగల స్కాలర్షిప్ లను ఆయన చేతులమీదుగా అందజేశారు. మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్ ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ, ఈ ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య విద్యావకాశాలను విస్తృతం చేయడం , జీవితాలను మార్చడం అనే మలబార్ గ్రూపు బలమైన నమ్మకానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. ఈ స్కాలర్ షిప్ ప్రోగ్రామ్ సమాజంలో యువతులకు ఉన్న అడ్డంకులను తొలగించడానికి మేము కట్టుబడి ఉన్నామని, తద్వారా వారు తమ విద్యావకాశాలను మెరుగు పరుచుకుని, తమ ఆకాంక్షలను నెరవేర్చుకుంటారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ హెడ్ ఉండమట్ల సాయి శ్రీకాంత్, కాకినాడ పరిధిలోని కాలేజీ ప్రిన్సిపాల్స్ అధ్యాపక బృందం, సిబ్బంది, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మేనేజ్మెంట్ టీమ్ సభ్యులు, కస్టమర్లు, శ్రేయోభిలాషులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నృత్యభారతి కి 25,000 విరాళం అందించిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన




హనుమాన్ జంక్షన్,మార్చి 25 (వార్తాప్రభ) : ప్రభుత్వం నిర్వహించే రెడ్ క్రాస్ వంటి సేవా సంస్థలకు దీటుగా మానవత స్వచ్ఛంద సేవాసంస్థ పనిచేస్తుందని పశ్చిమ గోదావరి జిల్లా సెంట్రల్ కమిటీ చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు అన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు ఏలూరు అభినయ నృత్య భారతి అభినయ కళాసమితికి 25,000 వేల రూపాయలు విరాళాన్ని మంగళవారం హనుమాన్ జంక్షన్ మానవత కార్యాలయంలో నృత్య భారతి నిర్వాహకులు దువ్వి హేమసుందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆలపాటి మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో ముందున్న కోటేశ్వరరావు మాస్టారు వ్యక్తిగతంగా కళామతల్లికి అందించిన ఈ సహాయం ఎనలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో గుడపాటి జయరామ చంద్రరావు,పాబోలు గణేష్ బాబు,ఘంటా ఇందిరాదేవి, సత్యన్నారాయణ,వేగిరెడ్డి సూర్యానారాయణ,కూరేళ్ళ సుబ్బాచారి,చెక్కా సుబ్బారావు, జన్యావుల సత్యన్నారాయణ, సుబ్బారావు మాస్టారు, కొట్నాని కేశవరావు,వడ్డి రాజేశ్వరరావు , పి వి చలం, రేవిణిశెట్టి సూర్యానారాయణ ఇంకా హనుమాన్ జంక్షన్ మానవతా కార్యవర్గ సభ్యులు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## మండల పరిషత్ నిధులతో చేసిన పనులు పరిశీలించిన ఎం.పి.పి. గాంధీ



పెనుగంచిప్రోలు, మార్చి 25 (వార్తాప్రభ) : పెగంచిప్రోలు మండలం లోని పొన్నవరం, వెంకటపురం గ్రామాలలో మంగళవారం మండపరిషత్ 15 వ ఆర్థికసంఘం నిధులతో చేసిన డ్రైన్స్ ను మండల పరిషత్ అధ్యక్షులు మార్కపూడి గాంధీ మరియు వైస్ ఎంపీపీ గుంటుపల్లి శ్రీనివాసరావు,, ( వాసు ) ఎంపీడీఓ శ్రీను , ఇంజనీరింగ్ అసిస్టెంట్, మరియు సర్పంచ్ కూచి నర్సయ్య, పనులను పరిశీలించడమైనది

## జర్నలిస్టులకు అండగా పుట్టగుంట



హనుమాన్ జంక్షన్,మార్చి 25 (వార్తాప్రభ) : ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ అనునిత్యం వార్తా సేకరణలో నిమగ్నం అయిన జర్నలిస్టులు స్వీయ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ , విశ్వహిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ పుట్టగుంట సతీష్ కుమార్ పేర్కొన్నారు.హనుమాన్ జంక్షన్ జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ సభ్యులకు ప్రతి సంవత్సరం మాదిరిగానే పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్ ద్వారా ప్రమాద బీమా సౌకర్యం కల్పించారు. పోస్టల్ డిపార్ట్మెంట్, నివియాబూపా ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 15 లక్షల రూపాయలు ప్రమాద బీమా సదుపాయం లభిస్తుంది. మంగళవారం హనుమాన్ జంక్షన్ లో తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీమా పత్రాలను పంపిణీ చేసారు.విలేఖరులకు ఎల్లవేళలా అండగా ఉంటూ ఆపద సమయంలో నేనున్నాను అని భరోసా ఇస్తున్నారని ఈ సందర్భంగా పుట్టగుంటను పలువురు సొసైటీ సభ్యులు కొనియాడారు..టీడీపీ గ్రామ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు, జర్నలిస్టు సంఘం నాయకులు తాడి రంగారావు, అక్కినేని ఫణి, మల్లిశెట్టి సుబ్రహ్మణ్యం, రెడ్డి రఘుబాబు, కొమ్మూరు పవన్ పాల్గొన్నారు.

## కొత్త మల్లవల్లిలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



హనుమాన్ జంక్షన్,మార్చి 25 (వార్తాప్రభ) : ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ నెలలో ఉదయం నుంచి సాయంత్రం వరకూ కఠోర ఉపవాస దీక్ష చేసి నమాజ్ అనంతరం ఉపవాసాలను విరమిస్తారు. ఈ సందర్భంగా నిన్న రాత్రి బాపులపాడు మండలం కొత్త మల్లవల్లి లోని ముస్లిం సోదరులకు సయ్యద్ కాలీషావలి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విందుకు ముఖ్య అతిథులుగా గన్నవరం శాసనసభ్యులవారి సోదరుడు యార్లగడ్డ సతీష్, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ,స్రవంతి ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత వీరమాచనేని సత్యప్రసాద్, బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షకార్యదర్శులు దయాల రాజేశ్వరావు, పుట్టా సురేష్ తదితరులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మల్లవల్లి గ్రామ సీనియర్ నాయకులు యనమదల వెంకయ్యారావు, తూము రాధాకృష్ణమూర్తి, మాజీ ఎం.పి.టి.సి కోఆప్షన్ సభ్యులు షేక్ జాన్ బాషా, షేక్ మీర్జావలి, అక్కినేని కృష్ణాజి తదితరులతో పాటు మల్లవల్లి, కొత్త మల్లవల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉగాది పండుగకు అయినా శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కీ వజ్ర కిరీటం అలంకరిస్తారా...?



పెనుగంచిప్రోలు,మార్చి 25 (వార్తాప్రభ) : శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి దేవస్థానం వారు అమ్మ వారికి భక్తులు ఇచ్చిన మూడు కోట్ల విరాళాలతో తయారు చేయించిన వజ్రకిరీట ధారణ ఉగాది కయినా జరిగేనా..? అమ్మవారికి కిరీట ధారణ చేసిన దర్శన భాగ్యం కల్పించమని చిన తిరునాళ్ళ భక్తులు కోరుకున్నారు, అయినా భక్తుల కోరిక తీరలేదు, వజ్రకిరీటం ను ఆలయం వద్ద భద్రత వ్యవస్థ మధ్య భక్తులు వీక్షించే అవకాశం కల్పించడం అసాధ్యమా..! వజ్రకిరీటం తయారు చేయించినది భక్తులకు కనిపించకుండా దాచుకోవడానికేనా..? ఉగాది పండుగ కు అయినా అమ్మవారి భక్తులు ఆకాంక్ష నెరవేరుతుందో లేదో వేచి చూడాల్సిందే ......!

## పీఎంపీల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ హిమబిందు పుట్టినరోజు



కాకినాడ,మార్చి 25 (వార్తాప్రభ) : అరుణ హాస్పిటల్ అధినేత డాక్టర్ చవ్వాకుల శేషగిరిరావు సతీమణి డాక్టర్ చవ్వాకుల హిమబిందు పుట్టినరోజు సందర్భంగా కాకినాడ జిల్లా పీఎంపీ నాయకులు అరుణ హాస్పిటల్ నందు డాక్టర్ హిమబిందు తో కేకు కట్ చేయించి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఎంపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు కెఎస్.ప్రసాద్ కాజులూరు కరప మండల అధ్యక్షులు జె వి వి. సూర్యనారాయణమూర్తి సెక్రెటరీ ఆర్.వినాయక కుమార్ పీఎంపీ సీనియర్ నాయకులు కె. ఎస్ ఎన్ బాబు, కాకినాడ టౌన్ అధ్యక్షులు సిహెచ్.ఏడుకొండలు సెక్రెటరీ కే. శ్రీనివాస్, రెహమాన్,షరీఫ్, కోశాధికారి రవికుమార్, పి. వీరభద్రరావు,ఎస్.సుబ్రహ్మణ్యం తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**తొర్రూర్ మార్చి 25 (వార్తాప్రభ ప్రతినిధి)**తొర్రూరు ప్రాంతంలో అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.మంగళవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో స్థానిక మున్సిపల్ కార్యాలయం, మండలంలోని వెలికట్టే గ్రామపంచాయతీ, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టంగా ప్రవేశపెట్టిన (ఎల్ఆర్ఎస్) పథకం ద్వారా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, సూచించారు, మిగిలిపోయిన లబ్ధిదారులకు మున్సిపల్ గ్రామపంచాయతీ సిబ్బంది సమాచారం అందించి ఫీజు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫీజు చెల్లించిన లబ్ధిదారులకు వెంటనే ప్రొసీడింగ్ కాపీలను అందజేయాలన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ స్కూల్ జూనియర్ కాలేజ్ వసతి గృహాలలో డైట్ మెనూ ప్రకారం భోజనం సిద్ధం చేయాలని, సూచించారు., పదవ తరగతి పరీక్షల హాజరయ్యే అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు., గ్రామపంచాయతీ, మున్సిపల్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆయన తెలిపారు.,మిగిలిపోయిన పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయుటకు క్షేత్రస్థాయిలో సిబ్బంది పనిచేయాలని అన్నారు, ఆస్తి పన్ను నల్ల పన్నులు 100% వసూలు చేసి గ్రామపంచాయతీ, మున్సిపల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ , సంబంధిత విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవేందర్ నగర్ లో యాదవ సంఘం ఆత్మీయ సమావేశం.



**కూకట్ పల్లి,మార్చి 25(వార్తాప్రభ):**కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్ లో యాదవ సంఘం నాయకులు ఎర్రసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మంగళవారం కోటగట్టు పెద్దమ్మ తల్లి టెంపుల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెకె శేఖర్ యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ మేడ్చల్ మల్కాజ్గిరి అధ్యక్షులు డి.సోమేష్ యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో గాజులరామారం అధ్యక్షులు పి.శ్రీనివాస్ యాదవ్, 125 డివిజన్ అధ్యక్షులు వి. కుమార్ యాదవ్,126 డివిజన్ అధ్యక్షులు జి.ఆంజనేయులు యాదవ్, 125 డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్, దేవేందర్ నగర్ యాదవ సంఘం అధ్యక్షులు కే.కుమార్ యాదవ్ ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ యాదవ్,ఉపాధ్యక్షులు తుకారం యాదవ్,జైంట్ సెక్రెటరీ రఘునాథ్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్,నరసింహ యాదవ్, సాయి యాదవ్,ఎం.శివకుమార్ యాదవ్,యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి సాయిబాబాను కుటుంబ సమేతంగా దర్శనం చేసుకున్న బి. సి.నేత "బేరి"



**హైదరాబాద్,మార్చి 25 (వార్తాప్రభ ప్రతినిధి)**మహారాష్ట్ర లోని శిరిడి సాయిబాబాను బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు పరిగి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బేరి రామచందర్ యాదవ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. బేరి రామచంద్ర యాదవ్ మనుమడు బేరి వేదాన్ష్ యాదవ్ పుట్టు వెంట్రుకల పూజా కార్యక్రమం కోసం శిరిడి సాయిబాబా ఆలయం కు వెళ్లినట్లు భేరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యుల మధ్య దిగ్విజయంగా పూర్తి చేసుకొని అనంతరం షిరిడి సాయిని దేశ ప్రజలందరూ బాగుండాలని ఎండలు అధికంగా ఉన్నాయి కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకొని బయటకు వెళ్లాలని "భేరి" సూచించారు. ఈ వేసవి కాలంలో నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని మరియు నీటిని అధికంగా తాగుతూ నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవాలని అన్నారు. ఆ శిరిడి సాయి కరుణ కృపాకటాక్షాలు దేశ ప్రజలందరి పైన ఉండాలని భేరి కోరుకున్నట్లు తెలిపారు.

# బిహెచ్ఈఎల్ కంపెనీ సౌజన్యంతో ఎంపీపీ ఎస్ పాఠశాల విద్యార్థులకు భోజనశాల ఏర్పాటు



**దుండిగల్ మార్చి 25 (వార్తాప్రభ)** : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 27వ వార్డ్ దుండిగల్ తాండ -2 లో ఎంపీపీస్ పాఠశాల భవనాన్ని భోజనశలాగా మర్చి పాఠశాల విద్యార్థులు ప్రశాంతంగా కూర్చొని తినడానికి వీలుగా భోజశాలను బిహెచ్ఈఎల్ కంపెనీ సౌజన్యతో ఏర్పాటు చేసారు. ప్రభుత్వ పాఠశాల పై మక్కువ, పేద విద్యార్థుల అభ్యున్నతిని ఆకాంక్షించే వ్యక్తి విద్యాభిమాని మాలోత్ భీమ్ సింగ్ నాయక్ చొరవతో నిర్మించారు. ఈ సందర్భంగా సోమవారం భోజనశాల భవనాన్ని సిఎస్ఆర్ ఫండ్ ప్రొఫెషనల్ భీమ్ సింగ్ నాయక్, మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఏదైనా సమస్య వస్తే తన దృష్టికి తీసుకొస్తే సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా పరిష్కరిస్తానని తెలిపారు. తాండ లో భోజనశాల విద్యార్థులకు ఏర్పాటు చెయడం చాలా సంతోషంగా ఉందని, ముమ్ముందు పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన వంతు కృషి చేసి ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ అడ్వాసిర్ ప్రవీణ్ గాడిలా, రవీందర్, అమర్ సింగ్, రాజు, ప్రవీణ్, లాల్ సింగ్, ప్రేమ్ సింగ్, వెంకటేష్ నాయక్, వెంకటేష్, కుమార్,హనుమంత్, శివ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిన్నింటి నారాయణరావు మరియు ఉపాధ్యాయులు ముకుంద రెడ్డి, గోపాల్, రవి,యువకులు, మహిళా మండలి సభ్యులు విద్యావేత్తలు, విద్యార్థులు తదితరులు పాలుకొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్.

● శాసనసభ్యులు గాంధీ



**శేరిలింగంపల్లి,మార్చి 25 (వార్తాప్రభ)**:రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ లో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని,రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు,దెట్కవ ప్రార్థనలతో సామరస్యం,శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాల ని,రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని పీఏసి చైర్మన్ గాంధీ అభిలషించారు.రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక,అందరూ కల్సి ఉండాలని, అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని,ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి,సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,సాంబశి వరావు,ఖాసీం, లియాకత్,శ్రీనివాస్ చౌదరి,తిరుపతి,అబ్దుల్ మోయిజ్, అమీర్,మహమ్మద్,కరీం,అజిమ్ మరియు ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# దొంగిలించబడ్డ సుమారు 126 మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్న సైబరాబాద్ పోలీసులు

● రికవరీ చేసుకున్న మొబైల్ ఫోన్ల విలువ సుమారు 28,00,000/-రూ"లు ● ఎంతో చాకచక్యంతో కేవలం 30 రోజుల్లోనే సెల్ ఫోన్ల రికవరీ ● మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్న సిబ్బందిని అభినందించిన డిసిపి



**కుత్బుల్లాపూర్ మార్చి 25 (వార్తాప్రభ)** : వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలోని దొంగలించబడ్డ సెల్ ఫోన్లను సైబరాబాద్ పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే బాలానగర్ జోన్ సైబరాబాద్ పోలీసులు కేవలం 30 రోజుల్లోనే 126 మొబైల్ ఫోన్లను సెల్ఫోన్ దొంగల నుండి రికవరీ చేసుకున్నారు. మంగళవారం బాలానగర్ జోన్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలానగర్ జోన్ డిసిపి కే సురేష్ కుమార్ (ఐపీఎస్) వివరాలను వెల్లడించారు. సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సిఈఐఆర్) ని ఉపయోగించి సుమారు 28,00,000/- లు విలువచేసే మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని సంబంధిత యజమానులకు అందజేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా డిసిపి కే సురేష్ కుమార్ సైబరాబాద్ అడిల్ కృషిని అభినందించారు. అనంతరం బాలనగర్ జోన్ డిసిపి పి. సత్యనారాయణ, కూకట్పల్లి ఏసీపి శ్రీనివాసరావు, బాలానగర్ ఏసిపి హనుమంతరావు, అన్ని ఎస్ హెచ్ ఓ డి ఐ లు, క్రైమ్ సిబ్బంది అందరూ కలిసి తక్కువ వ్యవధిలో మొబైల్ ఫోన్ లను రికవరీ చేయడంలో విశేషంగా కృషి చేశారని తెలిపారు.

# క్యాన్సర్ బాధితుడి మాటలకు మంత్రి శ్రీధర్ బాబు కన్నీళ్లు!

● కోరిక మేరకు క్రికెట్ కిట్ అందజేత ● అన్నగా అండగా ఉంటానని భరోసా



**హైదరాబాద్ మార్చి 25 (వార్తాప్రభ ప్రతినిధి)**"సార్, నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం. పెద్ద క్రికెటర్ కావాలని కలగన్నా.. నాకో క్రికెట్ కిట్ ఇప్పించండి సార్" క్యాన్సర్ తో పోరాడుతున్న ఓ యువకుడి మాటలివి. వింటే మనసున్న ప్రతీ మనిషికీ గుండె చెమర్చక మానదు. ఈ మాటలకే మంత్రి శ్రీధర్ బాబు ఏకంగా కన్నీళ్లు పెట్టుకున్నారు. భూపాలపల్లి జిల్లా పాలిమల మండలం సర్వాయ్ పేట గ్రామానికి చెందిన భౌత్ నితిన్ కాన్సర్ తో బాధపడుతూ...ఖాజగూడలోని స్పర్ష్ హాస్పిస్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా ఆసుపత్రికెళ్లి పరామర్శించారు. నేనున్నానని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా నితిన్ మాటలకు కన్నీళ్లు పెట్టుకున్న శ్రీధర్ బాబు.. అప్పటికప్పుడు క్రికెట్ కిట్ తెప్పించి అతని కోరికను నెరవేర్చారు. సొంతన్నగా వెంట నిలుస్తానని, ఏ అవసరమున్నా నేరుగా నన్ను సంప్రదించండి అంటూ నితిన్ తల్లిదండ్రులకు మంత్రి ధైర్యం చెప్పారు.

# పురపాలక సంఘం కార్యాలయం మందమర్రిలో తైబజార్ వేలం పాట

**మందమర్రి మార్చి 25 (వార్తా ప్రభ)** 2025-26 ఆర్థిక సంవత్సరమునకు సంబందించి తై బజార్ బహిరంగ వేలము తేదీ 25.03.2025.రోజున సాయంత్రం 04.00 గం. లకు పురపాలక సంఘ కార్యాలయం నందు నిర్వహించగా ఇట్టి వేలం పాట లో కనుకుంట్ల సుదర్శన్, ఆడెపు వేణు, మద్దెల సంజీవ్ , మద్ది వేణుగోపాల్,మహమ్మద్ ముస్తఫా, రాకం సంతోష్ మరియు దుద్దెల తిరుపతి పాల్గొని పాట పాడటం జరిగినది, ఇట్టి వేలం పాట లో పై వారిలో అందరికన్నా అధికంగా వేలం పాట పాడి రూ.4,73,200.00 లకు కనుకుంట్ల సుదర్శన్ తై బజార్ హక్కులు సొంతం చేసుకోవటం జరిగినది.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## చలివేంద్రాన్ని ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి



**దుండిగల్ మార్చి 25 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తి ఏర్పటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి ,మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ ,రంగయ్య ,కోలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి బస్టాండ్ సమస్యపై మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూర్ మార్చి 25 (వార్తా ప్రభ)**ఇటీవల తెలంగాణ శాసనసభ సమావేశాల్లో పాలకుర్తి మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ సమస్యపై పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీరెడ్డి ప్రస్తావించారు. ఆ ప్రాంత ప్రజలు గణనీయంగా ప్రయాణించే పాలకుర్తి బస్టాండ్ తగిన మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, బస్టాండ్ అభివృద్ధి అవసరం ఉందని అసెంబ్లీలో సమర్థంగా మాట్లాడారు. మంగళవారంఈ అంశంపై దృష్టి పెట్టి, హైదరాబాద్‌లోని రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. సమావేశంలో బస్టాండ్ అభివృద్ధి అంశాన్ని మంత్రికి వివరించగా, మంత్రి సానుకూలంగా స్పందించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని, పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట పాలకుర్తి బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యన్నారాయణ, దేవరుప్పుల మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్, తదితరులు, ఉన్నారు.

## ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ సైట్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**ఆసిఫాబాద్ మార్చి 25 (వార్తా ప్రభ)** జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ మోడల్ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని రెబ్బెన మండలంలో కొనసాగుతున్న ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ సైట్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ మోడల్ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా మిషన్ భగీరథ నీరు అందని ప్రాంతాలలో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మిషన్ భగీరథ పైప్ లైన్ ల లీకేజీ, బోరు బావుల మరమ్మత్తు పనులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ప్రజలకు త్రాగునీరు, విద్యుత్, రహదారుల వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమయ్యే లోగా లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మండలంలోని పాసిగావ్ గ్రామంలో ఇందిరమ్మ మోడల్ ఇండ్ల నిర్మాణ పనులు, త్రాగునీరు, ప్రత్యామ్నాయ మార్గాలు, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలో ఎల్.ఆర్.ఎస్. నిర్వహణ ప్రక్రియపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రెబ్బెన మండలంలో భూముల క్రమబద్ధీకరణ పథకం లక్ష్యాన్ని ఈ నెల 31వ తేదీలోగా 100 శాతం పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి

**ఆసిఫాబాద్ మార్చి 25 (వార్తా ప్రభ)** ఆధ్యాత్మిక మార్గంలో నడచి భగవంతుని కృపకు పాత్రులు కావాలని ,ప్రముఖ సినీ టివి నటులు రచయిత దండనాయకుల సురేష్ కుమార్ అన్నారు.జిల్లాకేంద్రంలోని కేస్లాపూర్ వీరంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ మాల దీక్ష పరుల ఆహ్వానం మేరకు భిక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన కేస్లాపూర్ వీరంజనేయ స్వామి ఆలయ విశిష్టతను గురించి భక్తులకు తెలిపారు అనంతరం అలయకమిటి ఆధ్వర్యంలో నాగబాల సురేష్ కుమార్ ను ఆంజనేయ స్వామి చిత్ర పటం అందించి శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అలయకమిటి అధ్యక్షులు ధర్మపురి వెంకటేశ్వర్లు. పిన్న వివేక్ గడ్డల వెంకటేష్ సుధాకర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా కలువల అనిల్ కుమార్ ఎన్నిక

**బెల్లంపల్లి మార్చి 25 (వార్తా ప్రభ)** బెల్లంపల్లి పట్టణంలోని రైల్వేస్టేషన్ పెద్దనపల్లి నివాసి కలువల అనిల్ కుమార్ ను మాదిగ స్టూడెంట్ యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు తెలిపారు..

# ఎడిటోరియల్

## వైసీపీలో విభీషణులు.. వీరి లెక్కేవేరు!

విభీషణుడు! రాక్షస కూటమిలో ఉండి కూడా.. న్యాయాన్ని, ధర్మాన్ని పాటించిన వాడిగా పేరొందాడు. రామాయణంలో పెద్ద ప్రత్యేక పాత్ర లేకపోయినా.. సీతమ్మను చెరబట్టిన రావణాసురుడి సోదరుడిగా ఉండలేనన్న ఒకే ఒక్క మాటతో బయటకు వచ్చి.. అంతకుమించిన గుర్తింపు పొందాడు విభీషణుడు. ఇలాంటి విభీషణులు రాజకీయాల్లోనూ ఉన్నారు. అయితే.. వారు... నాటి విభీషణుడి మాదిరిగా ధైర్యం చేయలేరు.. పార్టీని వదల్లేరు అంతే తేడా. కానీ, ఫక్తు.. సొంత పార్టీలోనే ఉన్నా.. తప్పును తప్పని చెప్పడంలో మాత్రం విభీషణుడికి ఏమాత్రం తక్కువ కాదు. ఇలాంటివారు వైసీపీలో పదుల సంఖ్యలో ఉన్నారంటే ఆశ్చర్యం వేస్తుంది. టీడీపీ నాయకులు ఆరోపిస్తు న్నట్టు వైసీపీ అరాచక పార్టీ అయితే.. ఆ పార్టీలో ఉన్న కొందరు నాయకులు నిజంగానే విభీషణులు. వీరిపై అవినీతి మరకలు లేవు. అక్రమాల మచ్చలు కూడా లేవు. ఆశ్చర్యం కాదు నిజమే! అంతేకాదు.. వైసీపీ అధినేత జగన్, ఆయన సోదరికి మధ్య ఏర్పడిన ఆస్తుల వివాదంపైనా వీరు సమయస్ఫూర్తిని ప్రదర్శించి తమ అధినేత ఇష్టానికి వ్యతిరేకమే అయినా.. %-%ఆడపడుచు కన్నీరు ఇంటికి మంచిది కాదని వ్యాఖ్యానిం చారు. చంద్రబాబు సతీమణిని అసెంబ్లీలో వివాదస్పద వ్యాఖ్యలు చేసినప్పుడు.. కూడా వీరు.. తప్పని ముక్తకంఠంతో చెప్పారు.(అయితే.. ఇది అంతర్గత సమావేశంలోనే).అంతేకాదు.. కూటమి సర్కారుపై విమర్శలు చేయాలని.. చంద్రబాబును తిట్టాలని అన్నప్పుడు కూడా.. వైసీపీలో ఉన్న కొద్ది మంది విభీషణుల వంటి నాయకులు.. ఆ పని చేయలేదు. సమయం-సందర్భం చూసుకుని ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరిస్తామని తేల్చి చెప్పారు. ఇక, ఒకానొక దశలో సోషల్ మీడియాలో టీడీపీపై విమర్శలు వెల్లువెత్తేలా చేసిన సమయంలోనూ ఈ నాయకులు పెదవి విప్పలేదు.. పరుషంగా ఒక్క మాట కూడా సోషల్ మీడియాలో పెట్టలేదు. పైగా అంతర్గత సమావేశాల్లో వైసీపీ సోషల్ మీడియా విభాగం చేస్తున్న %-%అల్లరి%-% సరికాదని సూచించిన వారే ఉన్నారు.ఇలాంటి వైసీపీ విభీషణులు చాలా మంది ఉన్నా.. ఎన్నడూ పార్టీ మారాలని కానీ.. పార్టీ అధినేతను వదిలేయాలని కానీ ప్రయత్నించకపోవడం గమనార్హం. అలాంటి వారే.. అనంతపురం జిల్లా కు చెందిన ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, కడప జిల్లాకు చెందిన రాయచోటి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, గుంటూరు జిల్లా బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోన శశిధర్, గుంటూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి మేరుగ నాగార్జున, విశాఖ జిల్లాకు చెందిన గాజువాక మాజీ ఎమ్మెల్యే .. తిప్పల నాగిరెడ్డి.. ఇలా చాలా మంది ఉన్నారు. వీరిపై ఎలాంటి మచ్చలు, మరకలు లేకపోవడం గమనార్హం.కొసమెరుపు: ఇంత మంచి వారే అయినా.. వైసీపీలో విభీషణ పాత్ర పోషిస్తున్నా.. అధినేత మాత్రం వీరిని పట్టించుకోకపోవడం.. గమనార్హం అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. బూతుల నాయకులను ప్రోత్సహించే బదులు ఈ విభీషణుల వంటి నాయకులకు కీలక బాధ్యతలు అప్పగిస్తే.. పార్టీ పుంజుకునే అవకాశం ఉంటుందని కూడా సూచన చేస్తున్నారు.

## పెరుగుతున్న ఉష్ణోగ్రతల పట్ల అప్రమత్తంగా ఉండండి

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**మచిలిపట్నం మార్చి 25 (వార్తాప్రభ ప్రతినిధి)**వాతావరణ శాఖ సూచనల మేరకు జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో నిర్మాణ కార్మికులను అధిక వేడి ప్రభావం నుండి రక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. ఈ నేపథ్యంలో సిహెచ్ ఆషారాణి, ఉప కార్మిక కమిషనర్ విజయవాడ వారు, వ్యాపారస్తులకు,నిర్మాణరంగంలోని కాంట్రాక్టర్లు, మేనేజ్మెంట్ లు మరియు యాజమాన్యాలకు పలుముఖ్య సూచనలు చేశారు. కార్మికులకు తాగునీరు, మజ్జిగ లభ్యమయ్యే విధంగా మరియు అన్ని ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాడిలని ఆదేశాలు జారీ చేశారు. ఉదయం వేడి అధికంగా ఉండే సమయం అనగా 12:00 నుండి 3:00 వరకు కార్మికులకు విశ్రాంతి సమయం ఇవ్వాలని, ఈ సమయంలో కార్మికుల చేత పనిచేయించరాదని ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలను కఠినంగా పాటించాలని అన్ని వ్యాపార , నిర్మాణరంగంలోని కాంట్రాక్టర్లు, మేనేజ్మెంట్ లు మరియు యాజమాన్యాలకు ఉప కార్మిక కమిషనర్, విజయవాడ వారు తెలియజేశారు. కార్మికుల ఆరోగ్యం మనందరి బాధ్యతగా తీసుకోవాలని ఈ చర్యలను పాటిస్తూ కార్మికుల భద్రతను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## నవోదయలో ప్రభంజనం సృష్టించిన విశ్వం విద్యార్థులు



**కలువాయి మార్చి 25 (వార్తాప్రభ)**2025 జనవరిలో జరిగినటువంటి జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షయందు నెల్లూరు జిల్లా ,కలువాయి మండలం లోని విశ్వం స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఏడుగురు విద్యార్థులు అర్హత సాధించడం జరిగింది, వారిని పాఠశాల ప్రెసిడెంట్ పులివర్తి కౌశిక్ చౌదరి, కరస్పాండెంట్ యం పి యస్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు సిహెచె లక్ష్మయ్య మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది. పై విజయానికి దోహదపడ్డ ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# తరాల ట్రాఫిక్ సమస్యను క్రమబద్ధీకరణ చేసిన ఈస్ట్ ట్రాఫిక్ పోలీసులు

## క్రయ విక్రయ దారుల మోములో పట్టలేని ఆనందఛాయలు....



**గుంటూరు మార్చి 25 (వార్తాప్రభ ప్రతినిధి):-** సహబంతి భోజనంబులో వడ్డించే వారు తన వారైతే పలహారాలకు కొదవేముంటుంది అన్నట్లుగా పోలీస్ ఉద్యోగం చేపట్టి ఆత్మ విశ్వాసంతో ప్రజలలో మమేకమై వారి యోగక్షేమాలతో పాటు వారికి ఎదరౌతున్న ఇబ్బందిక వాతావరణాన్ని నిరంతరం సహృదయంతో పాల్పంచుకొని నిర్విరామంగా ప్రజలకు అందులో ఉండి వారు ఎల్లవేళలయందు సుఖశాంతులతో వర్ధిల్లేటట్లుగా సేవలు అందించటం పోలీస్ ఉద్యోగుల కర్తవ్యం. అందులో భాగంగానే గుంటూరు ఈస్ట్ ట్రాఫిక్ పోలీసులు విశేష కృషితో చేస్తున్న దినదిన ప్రజా సేవలు ప్రశంసనీయం. వివరాల్లోకి వెళ్ళితే గుంటూరు నగరంలో అతిపెద్దదైన నిత్యావసర సరుకులతో పాటు అటు పండ్లు వ్యాపారం ఇటు పసిడి వ్యాపారం వెరసి ఎచ్చాల మార్కెట్ ఏరియాలో ప్రతి రోజు కోట్ల రూపాయలలో వ్యాపార నిర్వహణ జరుగుతున్న సంగతిని జనులు చవిచూస్తున్న సంగతి యదార్థమే కదా... ఈనేపథ్యంలో మార్కెట్లో క్రయ విక్రయ దారులతో పాటు వచ్చి పోయే ఆయా వాహనాల తాకిడితో ట్రాఫిక్ ఎక్కువై రాకపోకలు కొనసాగించాలంటే నానా అగచాట్లు పడుతున్న సమయమందు గుంటూరు జిల్లా ఎస్పీ యస్. సతీష్ కుమార్ ఆజ్ఞప్తి మేరకు గుంటూరు అర్బన్ ట్రాఫిక్ డి.యస్.పి యం.రమేష్ సూచన ప్రకారం ఈస్ట్ ట్రాఫిక్ సి.ఐ ఆకుల అశోక్ కుమార్ నేతృత్వంలో ప్రజా రాకపోకలయందు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పూలమార్కెట్ కూడలి నాలుగు రోడ్ల సముదాయములో అధునాతనమైన మైక్ లను ఏర్పాటు చేసి రద్దీని గమనిస్తూ ప్రజా రాకపోకలకు కూసింత ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా ఎంతో పగబ్బందీగా తమదైన శైలిలో చాకచక్యంగా వ్యవహరిస్తూ ఎప్పటికప్పుడే వీధిలో ఏర్పాటు చేసిన మైకులు ద్వారా శభాష్ గా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేస్తుండటం దృశ్య మాలికను తమ కనులారా చూస్తున్న ప్రజలు ముసి ముసి నువ్వులను వ్యక్త పరసటమే కాకుండా ఈస్ట్ ట్రాఫిక్ పోలీసులపై అమితమైన ప్రేమాభిమానాన్ని వ్యక్త పరుస్తూ అభినందించుచున్నారు. ఈ

# మచిలీపట్నంలో దొంగలు హల్చల్

**పట్టుకోండి చూద్దాం అంటూ నగర పోలీసులకే సవాల్ విసురుతున్న దొంగలు**

**సీసీ కెమెరాలు ఉన్నా దొంగలను పట్టుకోవడంలో పోలీసులు విఫలం**



**మచిలిపట్నం మార్చి 25 (వార్తాప్రభ ప్రతినిధి)**ఇటీవల నగరంలో పలు దొంగతనాలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. రాత్రి సమయంలో దొంగలు ముసుగు వేసుకొని, కత్తి పట్టుకొని దోచుకోవడానికి వచ్చిన దొంగల దృశ్యాలు అక్కడే ఉన్న సీసీ కెమెరా లో రికార్డు ఔతున్నాయి. ప్రతిరోజు ఏదో ఒకచోట మచిలీపట్నంలో దొంగతనం జరుగుతోంది. సోమవారం రాత్రి ఒంటిగంట సమయంలో సాక్షాత్తు జిల్లా కోర్ట్ సెంటర్ మెయిన్ రోడ్ సాయిబాబా గుడి ఎదురుగా గల అపోలో ఫార్మసీ తాళాలు బద్దలు కొట్టి మందుల షాపులో చొరబడిన దొంగ చోరీకి పాల్పడ్డాడు.దర్జాగా సిటీ నడి బొడ్డులో షట్టర్ తాళాలు పగలగొట్టి దొంగతనంకు పాల్పడిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. దాదాపు పదివేలు రూపాయలు నగదు అపహరించారని అపోలో మెడికల్ షాప్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు షాపులో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించగా ఓ వ్యక్తి షట్టర్ తాళాలు పగల కొట్టి మెడికల్ షాపులోకి ప్రవేశించాడు. ముఖము గుర్తు పట్టకుండా హెల్మెట్ ధరించి చీకటిగా ఉండటంతో టార్చ్ లైట్ కాంతిలో దొంగతనానికి పాల్పడిన దృశ్యాలు రికార్డ్ అయ్యాయి అని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దొంగ ఎవరు అనే కోణంలో చిలకలపూడి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా వరుస దొంగతనాలను పోలీసులు అరికట్టలేకపోతున్నారని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. రాత్రి సమయంలో పోలీసులు నామ మాత్రమే గస్తీ నిర్వహిస్తున్నారని ,కొన్నిచోట్ల పోలీసులు అసలు గస్తీ లేకపోవడంతో నగరంలో దొంగలు యదేచ్చగా పలుచోట్ల దొంగతనానికి పాల్పడుతున్నారు అని విమర్శలు వినిపి స్తున్నాయి. దొంగతనం జరిగిన అనంతరం పోలీసులు కేసు నమోదు చేసుకుంటున్నారే తప్ప దొంగలను పట్టుకోవడం లో విఫలమవుతున్నారని కొంతమంది తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో పరాసుపేటలో కెవిఆర్ పార్క్ వద్ద రెండు ఇళ్లల్లో దొంగలు పడ్డారు ఇప్పటికీ ఆ కేసులోని దొంగలు పోలీసులకు చిక్కలేదు. మచిలీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టపగలు రిజిస్టర్ ఆఫీస్ కార్యాలయంలో పార్క్ చేసి ఉన్న కారు అద్దాలు పగలకొట్టి మరి రెండు లక్షల రూపాయలను దొంగతనానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను ఇప్పటికీ పోలీసులు గుర్తించలేకపోయారు. ఆర్ పేట పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో ఒకేసారి నాలుగు షాపులు షట్టర్ తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడిన దుండగులు పట్టుకోండి చూద్దాం అంటూ పోలీసులకు సవాలు విసురుతున్నారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మేక వారి పాలెం లో ఓ ఇంటిలోని అన్ని వస్తువులను అపహరించిన దొంగలను గుర్తించడంలో పోలీసులు వెనుకబడ్డారు. ఇలా మచిలీపట్నం నగర పరిధిలో దొంగతనం చేసిన దొంగలు తప్పించుకునీ తిరుగుతూ పట్టుకోండి చూద్దాం అంటూ పోలీసులకు సవాలు విసురుతున్నారు. ఎన్నో కేసులను టెక్నాలజీ ఉపయోగించి చాకచక్యంగా ఛేదించే పోలీసులు ఎందుకో దొంగలను పట్టుకోలేక పోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. నగరంలో పలు సీసీ కెమెరాలు ఉన్నా దొంగలను పట్టుకోవడంలో పోలీసులు ఎందుకో విఫలమవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నగరంలో దొంగతనంకు పాల్పడుతున్న దొంగలను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

# ముఠా కార్మికులు ట్రాఫిక్ నిబంధనలుతప్పనిసరిగా పాటించాలి

**● వెస్ట్ డివిజన్ ట్రాఫిక్ ఏ సి పి రామచంద్రరావు హితవు ● లైసెన్సులు లేని వారికి ట్రక్కుఆటోలు అద్దెకు ఇవ్వొద్దు ● లైసెన్స్ లేని వారికి లైసెన్సులు ఇప్పించే దిశగా ట్రాఫిక్ పోలీసులు అడుగులు**



**విజయవాడ పశ్చిమ మార్చి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ట్రాఫిక్ నిబంధనలు, లైసెన్సు ఉపయోగాలు, లైసెన్స్ లేకుండా ట్రక్ ఆటోలు నడిపితే జరిగేలా ప్రమాదాలు తదితర అంశాలపై వెస్ట్ డివిజన్ ట్రాఫిక్ పోలీసులు ముఠా కార్మికులకు అవగాహన కల్పించారు. అలాగే కొన్ని భాద్యతలు తామే తీసుకొని లైసెన్సు ఏర్పాటు చౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్వి రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్నకుమార్ సూచనల మేరకు మంగళవారం ఉదయం వన్ ట్రాఫిక్ డివిజన్ ఏసిపి రామచంద్ర రావు, సిఐ ఎం సురేష్ , లు వన్ ట్రాఫిక్ డివిజన్లో ట్రక్ ఆటో ముఠా కార్మికులను పిలచి లైసెన్స్‌లేని వారికి బండ్లు ఇవ్వవద్దని బండ్లను ఎక్కడపడితే అక్కడ పార్క్ చేయవద్దని సూచనలు ఇచ్చారు. ఆర్టీవో ఆర్ప్రవీణ్ సహకారంతో ముఠా కార్మికులకు లైసెన్స్ లేని వారికి కంప్యూటర్ నందు శిక్షణ, ట్రాఫిక్ రూల్స్‌నేర్పించి వారికి లైసెన్స్ ఇప్పించడానికి మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ ట్రాఫిక్ రామచంద్ర రావు మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం అనేది చట్టరీత్యా నేరం అని వాహనదారులందరూ ప్రతి వాహనానికి లైసెన్సు కలిగి ఉండాలనిసంబంధించిన డాక్యుమెంట్స్ అన్ని ఎంవి యాక్ట్ లోని రూల్స్ ప్రకారం ఉండాలని సూచించారు. అలా లేకుంటే పడే జరిమానాలగురించి వివరించారు. అంతే కాకుండా వాహనాలను నో పార్కింగ్ వద్ద పార్క్ చేయవద్దని పరిమితికి మించి లోడ్‌వేయరాదని యూనిఫామ్ తప్పనిసరిగా ధరించాలని వన్ టౌన్ నందు వీధిని చిన్నవిగా ఉండటం వల్ల ఎక్కడపడితేఅక్కడ వాహనాలను నిలపొద్దని ఆదేశించారు.ఈ సందర్భంగా సిఐ సురేష్ మాట్లాడుతూ లైసెన్స్ లేని వారికి సూచనలుఇస్తూ లైసెన్స్ తీసుకోడానికి గల ప్రొసీజర్ వివరించారు. ఎసిపి ఆర్టీవో ప్రవీణ్ తో మాట్లాడి దఫాదఫాలుగా లైసెన్సులు ఇప్పించుటకు ప్రయత్నం చేయనున్నామన్నారు. దీని నిమిత్తం యూనియన్ లీడర్స్ అందరూహర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు శ్రీధర్ ., శివరామకృష్ణ, ముఠా వర్కర్లు ప్రతినిధి చౌదరి, ముఠా పని వార్లు , సిబ్బంది పాల్గొన్నారు

# విజయవాడ నగర ప్రజలకు వీఎంసీ వారి బంపర్ ఆఫర్

**ఏక మొత్తంలో పన్ను బకాయిలు చెల్లిస్తే వడ్డీ పై 50% తగ్గింపు**



**విజయవాడ పశ్చిమ మార్చి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో పన్ను చెల్లింపు దారుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు మరియు పురపాలకసంఘాలలో పేరుకుపోయిన పన్ను బకాయిల వసూలు మెరుగుపరుచుటకు, ఆస్తి పున్ను మరియు ఖాళీ స్థలాలపన్ను బకాయిలన్న ఈ నెల 31 లోపు ఒకేసారి ఏక మొత్తంలో చెల్లింపులు చేసినట్లయితే, వడ్డీ పై 50 % రాయితీని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం 46, తో ఈ నెల25 న ఉత్తర్వులు జారీ చేసిందని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం నాడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆస్తి మరియు ఖాళీ స్థలాల పన్ను బకాయిలున్న అనగా ఈ ఆర్థిక సంవత్సరంవరకు ఉన్న బకాయిలు మరియు ఈ ఆర్థిక సంవత్సరం పన్ను బకాయిలు 50% వడ్డీతో 31.లోపు, ఒకేసారి ఏక మొత్తంలో చెల్లించినచో మిగతా 50% వడ్డీ రాయితీని పొందవచ్చని అన్నారు.ఈ సదుపాయం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే మొత్తం వడ్డీ తో కట్టిన వారందరికీ కూడా వర్తిస్తుందని, సదరు 50 % వడ్డీ రాబోవు ఆర్థిక సంవత్సర పన్నులకుజమకాబడుతుందని తెలిపారు.ప్రజల సౌకర్యార్థం విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 13 క్యాష్ కౌంటర్లలలో మూడు జోనల్ కార్యాలయలో ఉన్న ఆరు క్యాష్ కౌంటర్లను ఉదయం 8:00 నుండి సాయంత్రం 8 గంటల వరకు మార్చ్ 31, 2025 వరుకు, జోనల్ కార్యాలయేతర క్యాష్ కౌంటర్లు ఉదయం 9:00 నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటాని తెలిపారు. కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు.

## నవోదయలో ప్రతిభ కనపరిచిన లుంబిని విద్యార్థి ఉడత మౌనిష



**చేజర్ల మార్చి 25 (వార్తాప్రభ)** 2024-25 నవోదయ ఎంట్రన్స్ పరీక్షలో చేజర్ల లుంబిని విద్యాలయ విద్యార్థి ఉడత మౌనిష జవహర్ నవోదయలో ఆరవ తరగతికి సీటు సాధించడం జరిగినది.ఆ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉడత మౌనిష కి అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.పాఠశాల యాజమాన్యం బి.రమేష్ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు ఎటువంటి పోటీ పరీక్షలలో అయినా తమ సత్తా చాటుతూ అద్వితీయ ఫలితాలు సాధిస్తున్నందుకు మాకు చాలా గర్వంగా ఉందని తెలిపారు.అలాగే విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఆ విద్యార్థి గొల్లపల్లి గ్రామానికి చెందిన ఉడత చిన్న హజరత్తయ్య కుమార్తె.ఆ విద్యార్థి తండ్రి మాట్లాడుతూ ఇష్టపడి చదివి నవోదయలో సీటు సాధించిన మా పాప మరెన్నో కాంపిటేటివ్ పరీక్షల్లో ఎన్నో ర్యాంకులు సాధించాలని ఆ దేవున్ని కోరుకుంటున్నాను అని తెలిపారు.అలాగే లుంబిని విద్యాలయంలో సరైన నాణ్యత కలిగిన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం అహర్నిశలు కష్టపడతారని తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎట్టకేలకు పాఠశాలకే దక్కిన ఆక్రమణకు గురైన స్థలం



**చేజర్ల మార్చి 25 (వార్తాప్రభ)** మండలంలోని కొల్లపపనాయుడు పల్లి గ్రామం పాత ఎలిమెంటరీ స్కూలు స్థలం ఆక్రమణ గురి అయ్యింది అంటూ పలు దఫాలుగా గ్రామస్తుల నుండి ఉన్నతాధికారులకు అలాగే మండల అధికారులకు అర్జీలు రూపంలో గ్రామస్తులు విన్నవించుకోవడం జరిగినది.ఈ క్రమంలోనే పాత ఎలిమెంటరీ స్కూల్ స్థలం ఆక్రమణకు గురి అయిందని అధికారులు నిర్ధారణ గావించి విచారణ నేపథ్యంలో మంగళవారం ఆక్రమణకు గురైన స్థలంను ఆక్రమణదారుల నుండి తొలగించడం జరిగింది.స్థానిక తహశీల్దారు బి.మురళి ఆధ్వర్యంలో తొలగించడం జరిగినది.ఎమ్మార్వో మాట్లాడుతూ ఇక ముందు ఎవరైనా ఎలిమెంటరీ స్కూల్ స్థలాన్ని ఆక్రమించుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ లలిత ఎంఈఓ డిసి మస్తానయ్య అలాగే ఆర్ ఐ వెంకటేశ్వర్లు మరియు వీఆర్వో గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ సర్వేయర్ పాల్గొనడం అయినది.

## రంజాన్ సందర్భంగా నాన్నగారు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ

**అన్ని మతాలు, అన్ని వర్గాల ప్రజలకు సేవే నాన్నగారు స్వచ్ఛంద సంస్థ లక్ష్యం పొన్నపల్లి సత్యనారాయణ**



**చెరుకుపల్లి మండలం మార్చి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అన్ని మతాల, అన్ని వర్గాల ప్రజలకు సేవా మార్గమే తమ నాన్నగారు స్వచ్ఛంద సంస్థ లక్ష్య మని ఆ సంస్థ వ్యవస్థాపకుడు పొన్నపల్లి సత్యనారాయణ అన్నారు. అలాగే కాలధర్మం చెందిన తన తండ్రి దత్తు ఆశయ సాధనకు కొడుకుగా తన వంతుగా అన్ని మతాల వారికి సాయం చేసి తండ్రి రుణం తీర్చుకొనే అదృష్టం ఈ రూపేణా వస్తుందని సత్యనారాయణ అన్నారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం గుళ్ళపల్లి గ్రామానికి చెందిన నాన్నగారు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రంజాన్ సందర్భంగా ముస్లిం మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. దాంతో పాటుగా వృద్ధులకు విటమిన్ ఔషధాలను పంపిణీ చేశారు.భారతదేశం మతసామరస్యానికి ప్రతీక అని పొన్నపల్లి సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో 2017 లో దక్షిణ భారతదేశపు రెడ్ బుల్ సైక్లింగ్ పోటీలో పాల్గొని నాలుగవ స్థానం సాధించిన షేక్ సలీం, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం

**కళ్యాణదుర్గం మార్చి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి):**కళ్యాణదుర్గం పట్టణంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలతో సమస్యలు విని వినతులు స్వీకరించారు. సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేశారు.

# రైల్వే కార్మికుల సంక్షేమానికి మర్రి కృషి

## - ఎస్ సీఆర్ఈఎస్ జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్



**ఇబ్రహీంపట్నం, మార్చి 25(వార్తా ప్రభ ప్రతినిధి):** రైల్వే కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ఎన్ఎఫ్ఐఆర్ అండ్ ఎస్ సీఆర్ఈఎస్ జనరల్ సెక్రటరీ డాక్టర్ మర్రి రాఘవయ్య 18 గంటల నుంచి 20 గంటల వరకు పనిచేస్తున్నారని ఎస్ సీఆర్ఈఎస్ జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ కొనియాడారు. సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ వర్క్ షాప్ డివిజన్ 138వ డివిజనల్ కౌన్సిల్ మీటింగ్ గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్ షాపు బ్రాంచి ఆధ్వర్యంలో మంగళవారం ఆ యూనియన్ కార్యాలయంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా కార్మికుల పెన్షన్ విధానంలో యూపీఎస్ ని ఓపీఎస్ గా మార్చేందుకు కేంద్రంపై తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నారన్నారు. డివిజనల్ కార్యదర్శి, ఎన్ఎఫ్ఐఆర్ వర్కింగ్ కమిటీ మెంబర్ ఎం.జి.అరుణ్ కుమార్ మాట్లాడుతూ 8వ వేతన సంఘాన్ని స్థాపించి త్వరితగతిన దాని సిఫార్సులను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని డిమాండ్ చేశారు. రైల్వేల ప్రైవేటీకరణను నిలిపివేసి ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. నిలిపివేసిన 18 నెలల కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తొలుత డివిజనల్ ప్రెసిడెంట్ బి.బాబూ నాయక్ ప్రారంభోపన్యాసం చేసి అన్ని డివిజన్ల బ్రాంచి కార్యదర్శులు, అధ్యక్షులు, సీడబ్ల్యూ మెంబర్స్ కు స్వాగతం పలికారు. సమావేశం అనంతరం అతిథులను పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. గుంటుపల్లి బ్రాంచి కార్యదర్శి, డిప్యూటీ డివిజనల్ సెక్రటరీ గద్దా సురేష్ పర్యవేక్షించారు. డిప్యూటీ డివిజనల్ కార్యదర్శి ఎస్.ఎం.ఇనాయత్ పాషా, సీడబ్ల్యూసీ మెంబర్లు టి.మురుగ ప్రసాద్, ఎం.నరేష్, బ్రాంచి అధ్యక్షుడు పామర్తి శివ నాగేశ్వరరావు, వర్కింగ్ చైర్మన్ దాసరి డేవిడ్ రాజు, కూనిబిల్లి శంకరరావు, గూడవల్లి సుధాకర్, ఎం.డి.రబ్బాని, ఆర్.నాగమద్ధయ్య, ఎస్.బోయాజ్, పంచకర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పై జగన్ కపట ప్రేమ

## అభివృద్ధి, సంక్షేమం లక్ష్యం గా సాగుతున్న కూటమి ప్రభుత్వ

## అక్కల రామ్మోహన్ రావు (గాంధీ)




**ఇబ్రహీంపట్నం, మార్చి 25(వార్తా ప్రభ ప్రతినిధి):**జగన్ కు పదవి పోయాక రైతుల పై ప్రేమ చూపించడం సిగ్గుచేటు అని మండిపడ్డారు జన సేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మైలవరం నియోజకవర్గ ఇంచార్జి అక్కల రామ్మోహన్ రావు (గాంధీ ). జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పక్షం లో పీకల్లోతు కష్టాల్లో ఆత్మహత్యలు చేసుకున్న 3000 కౌవుల రైతులను ఆదుకున్న తప్ప నాయకుడు జన సేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. చరిత్ర లో 24 గంటల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సంబందించిన డబ్బులు ఏర్పాటు చేసిన ఘనత నాదెండ్ల మనోహర్ కు చెందుతుందని అన్నారు.అయిదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర రైతంగానికి అప్పులు, నష్టలే మిగిలాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారం లో లేనప్పుడే రైతుల అభ్యున్నతికి కృషి చేసిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అన్నారు.కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర రైతుల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తూ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళుతుందన్నారు.అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ప్రజలను తప్పుదోవ పట్టించి మభ్య పెట్టె మాటలు కట్టి పెట్టాలని హితవు పలికారు గాంధీ.



: విజయవాడ, న్యూ రాజరాజేశ్వరీ పేటలో శ్రీ కృష్ణ మందిరం స్లాబ్ వేస్తున్న సందర్భంగా యాదవ సంఘం సీనియర్ నాయకులు అల్లు అప్పారావు యాదవ్ తో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పేద్దుబోయిన శ్రీనివాస్ యాదవ్ **-వార్తా ప్రభ విజయవాడ**

# ఉంటేనే అందము



విహరించే పక్షులు
ప్రవహించే యేరులు
ఉంటేనే అందము
వికసించే పూవులు
మింటిలోన తారలు
ఇంటిలోన బాలలు
ఉంటేనే అందము
బ్రతుకులోన విలువలు
కొమ్మలోన ఆకులు
అమ్మలోని గుణములు
ఉంటేనే అందము
కమ్మనైన పలుకులు
అల్లుకున్న తీగలు
ప్రేమలొలుకు మనసులు
ఉంటేనే అందము
శుద్ధమైన తలపులు
పుడమిలోన మొక్కలు
కడుపు నింపు పల్లెలు
ఉంటేనే అందము
భువిని తల్లిదండ్రులు
అవనిలోన అతివలు
మాన్యులైన వృద్ధులు
ఉంటేనే అందము
దారి చూపు గురువులు

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు

# మూలపాడు హైస్కూల్ లో తొలగించిన మధ్యాహ్న భోజన ఏజెన్సీ కొనసాగించాలి

## - కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలి

## హెచ్ఎం రాక్ పిల్లర్ కు సిఐటియు బృందం వినతి పత్రం



**ఇబ్రహీంపట్నం మార్చి 25(వార్తా ప్రభ ప్రతినిధి):-** మూలపాడు హైస్కూల్ అక్రమంగా తొలగించిన మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వర్కర్ కొండల రమణమ్మ ను మరియు హెల్పర్స్ ను హైకోర్టు ఉత్తర్వుల అమలు చేయాలని , విద్యార్థుల దగ్గర రాజకీయాలు కాకుండా మానవత్వంతో ఆలోచించి హెచ్ఎం రమణమ్మను విధుల్లోకి తీసుకోవాలని మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ సుప్రజ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చిక్కిల తయారీకి నమూనా మూలపాడు హైస్కూలు రమణమ్మ తోనే రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ అమలు చేశారని రాష్ట్రంలోని మూలపాడు హైస్కూల్ ఏజెన్సీ వర్కర్ రమణమ్మ భోజనాలు వండటంలో మొదటి స్థానంలో ఉంటుందని అమ్మలాగా విద్యార్థులకు అన్నం పెట్టే రమణమ్మను పాఠశాల విద్యా కమిటీ టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అధికార దుర్వినియోగానికి పాల్పడి రమణమ్మను తొలగించిందని , ఏపీ విద్యా శాఖ మంత్రి లోకేష్ ఎవర్ని తొలగించొద్దని ఆదేశాలను కూడా మూలపాడు టిడిపి నాయకులు బేఖాతరు చేస్తూ ఆగస్టులో ఎన్టీఆర్ జిల్లా డీఈవో ఎవరిని తొలగించొద్దని ఆర్డర్స్ ఇచ్చిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పిల్లల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూలపాడు హైస్కూల్ మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ వర్కర్ కే రమణమ్మ మాట్లాడుతూ 23 సంవత్సరాలు మధ్యాహ్న భోజన పథకం పిల్లలకి అమ్మలాగ వండి పెట్టానని రాష్ట్ర అధికారుల సైతం మూలపాడు స్కూల్ని భోజనాలు ఇతర ఆహార పదార్థాలు బాగున్నాయని మెచ్చుకున్నారని టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వారు అణువయులకి న్యాయం చేయడం కోసం పిల్లలకు అన్యాయం చేసే కార్యక్రమం లో భాగంగా తమను తొలగించారని నేను సైతం కోర్టుకు వెళ్లి ఉత్తర్వులు తెచ్చుకున్న అధికార పార్టీ నాయకులు హెచ్ యం ను ఒత్తిడి చేస్తూ తీసుకోవద్దని హుకుం జారీ చేస్తూ నన్ను మానసికంగా ఇబ్బందులు పెట్టేస్తున్నారని రమణమ్మ ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి మహేష్, మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కే రాజేశ్వరి , తొలగించిన మూలపాడు హెల్పర్స్ బుజ్జి, రాజేశ్వరి, మరియమ్మ, అంజమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు

# ఆశీల భారం చిరు వ్యాపారులపై కమపడనివ్వం - టీడీపీ కౌన్సిలర్లు



**ఇబ్రహీంపట్నం, మార్చి 15 (వార్తా ప్రభ ప్రతినిధి):** చిరు వ్యాపారులపై ఆశీలు భారం పడనివ్వమని, ప్రజా శ్రేయస్సు, అవసరాల కోసం టీడీపీ కట్టుబడి పనిచేస్తుందని ఆ పార్టీ కౌన్సిలర్లు తెలిపారు. కొండపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమ్య కీర్తనను మంగళవారం కలిసి ఆశీలు వేలం పాట నిలిపివేయాలని కోరారు. మున్సిపల్ నిబంధనల ప్రకారమే ఆశీలు వేలం పాట నిర్వహిస్తున్నామని కమిషనర్ వివరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో చిరు వ్యాపారుల నుంచి వసూళ్లు చేయకూడదని ఆశీలుకు వ్యతిరేకంగా టీడీపీ పోరాటం చేసిందని గుర్తు చేశారు. ఆశీలు వేలం పాటలో ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. పాట దక్కించుకున్న వారు చిరు వ్యాపారుల నుంచి ఆశీలు వసూలు చేయకుండా చూస్తామన్నారు. నాడు చిరు వ్యాపారుల తరుపున పోరాడిన టీడీపీ ప్రస్తుతం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు వారిపై భారం పడకుండా బాధ్యత తీసుకుంటుందన్నారు. ఆటోలు, నాలుగు చక్రాలు ఆపైన వ్యాపారం చేసే వారి నుంచే వసూళ్లు చేసే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ కౌన్సిలర్లు చెన్నుబోయిన చిట్టిబాబు, చుట్టుకుదురు శ్రీనివాసరావు, చనమోలు నారాయణ, ధరణికోట విజయలక్ష్మి, గోపాలరావు, అనిల్, టీడీపీ నాయకులు మైలా సైదులు, పులి దాసు, బాడిశ నాగరాజు, కుమ్మరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాల పట్ల అవగాహన లేనంత మాత్రాన తప్పు చేసి శిక్ష నుండి తప్పించుకోలేరు

## విజయవాడ సి జె ఎమ్ జడ్జి రాజశేఖర్



**విజయవాడ పశ్చిమ మార్చి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చట్టాలు పట్ల అవగాహన లేకపోయినా చేసిన తప్పులు వల్ల చట్టపరమైన శిక్ష నుండి తప్పించు కోలేరని విజయవాడ సి జె ఎమ్ జడ్జి రాజశేఖర్ అన్నారు. హై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ప్రతి న్యాయస్థానం పరిధిలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించి ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని, అందులో భాగంగా మంగళవారం జక్కంపూడి కాలనికి వచ్చామని ఆయన తెలిపారు. ముఖ్యంగా చదువు లేకపోవడం, చట్టాలపై అవగాహన లేకపోవడం వల్ల అమాయకులు నేరస్తులుగా మారుతున్నారని, చట్టాలపై అవగాహన లేనంత మాత్రాన తప్పు చేసి శిక్ష నుండి తప్పించుకోలేరనీ రాజశేఖర్ అన్నారు. పొక్సో వంటి చట్టం లో 18 సంవత్సరాల లోపు పిల్లలను లైంగికంగా వేధిస్తే కఠిన శిక్షలు ఉంటాయని, 18 సంవత్సరాలు నిండని ఆడపిల్లలు ఇష్టపడి చేసినా అది పొక్సో చట్ట ప్రకారం అది నేరమే అవుతుందని ఆయన వివరించారు. మహిళల పై ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడినా కఠినంగా శిక్షలు ఉంటాయని, అలాగే సైబర్ నేరాలకు, బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని గౌరవ జడ్జి తెలియజేశారు....ఈ కార్యక్రమంలో శాంతిభద్రతల విభాగపు వెస్ట్ ఏ సి పి దుర్గారావు , 2 టౌన్ సి ఐ కొండలరావు, ఎస్ ఐ లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# రైతు సోదరులారా..! తస్మాత్ జాగ్రత్త ఇన్సురెన్స్ రశీదు తీసుకోవడం మరువద్దు.......



**పెనుగంచిప్రోలు, మార్చి 25( వార్త ప్రభ)**జగ్గయ్యపేట నియోజకవర్గం లో,నందిగామ నియోజకవర్గాలలో గల మిర్చి, పసుపు నిల్వ చేయు కోల్డ్ స్టోరేజ్ యజమానులు రైతులను నిలువునా ముంచుతున్నా చోద్యం చూస్తూ, మామూళ్ల మత్తులో అగ్రికల్చర్ మార్కెట్ యార్డు అదికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్న అనే ఆరోపణలు గురి అవుతున్నారు. నిన్న జగ్గయ్యపేటలో కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదం మిర్చి దహనం జరిగింది.జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాలలోని కోల్డ్ స్టోరేజ్ ల యజమానులు రైతులు నిల్వ ఉంచే పంటలకు ఇన్సూరెన్స్ చెల్లించాల్సి ఉంది.కానీ ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లించరు. పై విషయాలపై పలు మార్లు అగ్రికల్చర్ మార్కెట్ యార్డు అదికారులకు పిర్యాదు చేసినా ఫలితం శూన్యం. అగ్రికల్చర్ మార్కెట్ యార్డు అదికారులు కోల్డ్ స్టోరేజ్ యజమానులకు ఏవిధంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. రైతులు ఇకనైనా నిల్వ చేసిన పంటలకు ఇన్సూరెన్స్ రశీదు తీసుకోవడం మరవద్దు. తస్మాత్ జాగ్రత్త..! రైతు సోదరులారా..!. ఇప్పటి కయినా రైతులు కోల్డ్ స్టోరేజ్ లో వున్న మిరపకాయలకు ఇన్సురెన్స్ రశీదు తీసుకోండి. మార్చి నెలలోనే ఎండలు మండిపోతున్నాయి... అగ్ని ప్రమాదాలకు అవకాశం ఎక్కువగా ఉంది. రైతులు ఇన్సూరెన్స్ తో రసీదు తీసుకోకపోతే పూర్తి గా నష్ట పోతారు రైతన్న లు.

# దివ్యాంగ బాలుడికి వీల్ చైర్ బహుకరణ



**విజయవాడ పశ్చిమ మార్చి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 47వ డివిజన్ పరిధిలోని కేఎల్ రావు నగర్ కు చెందిన 11 ఏళ్ల దివ్యాంగ బాలుడు ఏసు బాబు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కూటమి నేతలతో కలిసి భవానిపురంలోని ఎన్డీఏ కార్యాలయంలో వీల్ చైర్ను బహుకరించారు.ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ పథకం ద్వారా వికలాంగులకు ఉపకరణాలను అందజేస్తున్నారు.పశ్చిమ నియోజకవర్గంలోని వికలాంగులను గుర్తించి వారికి పరికరాలు అందేలా ఎన్డీఏ కూటమి నేతలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. నడవలేని స్థితిలో ఉన్న బాలుడికి వీల్ చైర్ అందించడంతో బాలుడి తల్లిదండ్రులు ప్రభాకర్, మేరీ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సుజనాకు కృతజ్ఞతలు తెలిపారు.కూటమి నేతలు నాగోతీ రామారావు, వెంపలి గౌరీ శంకర్ కందుల సుబ్రహ్మణ్యేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

# జిపిఎస్ పిల్లర్ పరిశీలించిన నేషనల్ సర్వే అధికారి ఎ రమేష్



**కలువాయి మార్చి 25 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రెండు రాష్ట్రాలకు సంబంధించి నేషనల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారి ఎ రమేష్ కలువాయి మండలం కుల్లూరు సచివాలయం ఆవరణలో ఉన్నటువంటి జిపిఎస్ స్టేషన్ (పిల్లర్) ను మంగళవారం పరిశీలించారు.ప్రభుత్వం ద్వారా రీ సర్వే కాని గ్రామ సర్వేలు కానీ ప్రాజెక్టులు కానీ సర్వే చేయాలంటే జిపిఎస్ స్టేషన్ పిల్లర్ కీలకమని ప్రతి 30 నుంచి 60 కిలోమీటర్ల పరిధిలో జిపిఎస్ పిల్లర్ ఏర్పాటు 10 సంవత్సరాల క్రితమే ఏర్పాటు చేసి ఉన్నారని అవి ఉన్నాయా లేకుండా పోయినాయ అని సర్వే చేయుటకు వచ్చామని తెలిపారు, కుల్లూరు నందు జిపిఎస్ పిల్లర్ పూడిపోవడంతో పంచాయతీ సిబ్బందితో పిల్లర్ చుట్టూ ఉన్న కంప చెట్లు తొలగించారు.వీరితో పాటు ఆంధ్రపదేశ్ సర్వే అధికారి డానియల్ ఉన్నారు.

# ఘనంగా బలే ఏసురాజు జన్మదిన వేడుకలు.



**కైకలూరు మార్చి 25 (వార్తా ప్రభ)**ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, కొట్టాడ గ్రామ టిడిపి నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వడ్డీ సాధికారిక కన్వీనర్ బలే ఏసు రాజు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని నాయకులు,టిడిపి కార్యకర్తలు, కూటమి నాయకులు, కార్యకర్తలు భలే యేసు రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ ఆధ్వర్యంలో కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి భలే యేసు రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భలే యేసు రాజు మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కూటమి నాయకులకు, కార్యకర్తలకు, స్నేహితులకు, శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.

# శ్రీనివాస కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న జంపాల



**ఇబ్రహీంపట్నం మార్చి 25(వార్తా ప్రభ ప్రతినిధి):-**కొండపల్లి ఖిల్లా రోడ్, జనార్దన్ నగర్ లో పునః నిర్మించబడుతున్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం శ్రీనివాస కల్యాణం మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వేదమంత్రాలతో జంపాలకు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి అన్న ప్రసాద కార్యక్రమాన్ని జంపాల చేతుల మీదుగా ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి భక్త సమాజం కమిటీ సభ్యులు దీవి రాంబాబు,వెంకటేశ్వరరావు సాంబశివరావు, టిడిపి నాయకులుబసవ ఉమామహేశ్వర,వ్యాకరణ పార్థసారథి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాముడు నడయాడిన భద్రాద్రి కి కొత్త శోభ

● దక్షిణ అయోధ్య భద్రాద్రి అభివృద్ధికి అడుగులు ● టెంపుల్ సిటీగా భద్రాద్రి రామాలయం ● భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ● మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో సీఎం అంగీకారం ● భూసేకరణకు 34 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం ● సీఎం రేవంత్ కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు

**భద్రాచలం, మార్చి 25 (వార్తాప్రభ ప్రతినిధి)**దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామయ్య ఆలయం నూతన శోభ సంతరించుకోనుంది. శ్రీరామనవమి సీతారామ కళ్యాణం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో కాంగ్రెస్ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. భద్రాద్రి రామయ్య ఆలయ అభివృద్ధికి పూనుకుంది. భద్రాద్రి రామయ్య అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. భద్రాద్రి ఆలయ భూ సేకరణ సమస్యను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి కి దృష్టికి తీసుకు వెళ్లగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యుద్ధ ప్రాతిపదికన భూసేకరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూ 34 కోట్లు నిధులను విరుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రామ నవమి కి దక్షిణ అయోధ్య టెంపుల్ సిటీకి అడుగులు పడనున్నాయి.

**అడిగిందే తడవుగా ....**ఆదివారం రోజున ఆలయ ఈవో మరియు పండితులు గౌరవ ముఖ్య మంత్రి గారిని కలిసి భద్రాచల సీతారామచంద్రస్వామి శ్రీరామనవమి వేడుకలకు ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల గతంలో భద్రాద్రి ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను సీఎంకు వివరించారు. అభివృద్ధి పనులకు భూసేకరణ అడ్డంకిగా మారిందని తుమ్మల సీఎంకు వివరించారు. భూసేకరణ పనులు పూర్తి చేస్తే భద్రాద్రి ఆలయ అభివృద్ధికి ఎలాంటి ఆటంకం ఉండదని భద్రాద్రి ఆలయం భక్తులతో మరింత శోభిల్లుతోందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. మంత్రి తుమ్మల చొరవతో సీఎం రేవంత్ రెడ్డి భూసేకరణకు కావలసిన



నిధులను మరుసటి రోజు విడుదల చేసి ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. భద్రాద్రి ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**నవ భద్రాద్రి...**భారతదేశానికి తలమానికంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. అనేక ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న భూసేకరణ సమస్యకు ఎట్టకేలకు మంత్రి తుమ్మల పరిష్కారం చూపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నవ భద్రాద్రి దిశగా తుమ్మల కృషి చేస్తున్నారు. భూ సేకరణ తరువాయి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. దక్షిణ అయోధ్యగా భద్రాద్రి ఆలయ కీర్తి ధ్వనించేలా అభివృద్ధి చేయనున్నారు.

**నమూనాలు సిద్ధం...** శ్రీరామచంద్రుడి ఆలయ అభివృద్ధికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో భద్రాద్రి ఆలయం నూతన శోభ సంతరించుకొనుంది. ఆగమ పండితులు రూపొందించిన నమూనాలు మరియు సూచనల ప్రకారం అభివృద్ధి పనులను ప్రారంభించాలి అని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. శరవేగంగా భూసేకరణ పనులు పూర్తిచేయాలని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన షాపులు, ఇల్లు షిఫ్టింగ్ చేసేలా ఆదేశాలు జారీ చేశారు. శ్రీరామనవమి వేడుకలు అనంతరం నమూనాల ప్రకారం అత్యద్భుతంగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి అడుగులు పడనున్నాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. దీనితో రాష్ట్ర ప్రజల కల సాకారం కానుంది

## ఈ నెల 31 లోపు ఆస్థి పన్ను బకాయిలు చెల్లించండి-వడ్డీలో 50 శాతం రాయితీని పొందండి

**అనురాధ, అడిషనల్ డైరక్టర్, పురపాలక శాఖ**

**అమరావతి మార్చి 25 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆస్థి పన్ను బకాయిలు ఈ నెల 31 లోపు చెల్లించాలని, గడువు లోపు ఒకే సారి ఏకమొత్తంలో చెల్లించిన వారికి వడ్డీలో 50 శాతం రాయితీని కల్పిస్తున్నట్లు పురపాలక శాఖ అడిషినల్ డైరక్టర్ సి. అనురాధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థల్లో ఇంటిపన్ను, ఖాళీ స్థలాలపై పన్నులు సకాలంలో అనగా మొదటి అర్థ సంవత్సరానికి జూన్, రెండవ అర్థసంవత్సరానికి డిసెంబర్ లోపు పన్ను చెల్లించని వారు 2శాతం వడ్డీ తో చెల్లించాల్సి ఉంటుందన్నారు. అయితే పన్ను చెల్లింపుదారుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు, పురపాలక సంఘాలలో పేరుకుపోయిన పన్ను బకాయిల వసూళ్ల మెరుగుపరుచుటకు, ఆస్థి పన్ను, ఖాళీ స్థలంపై పన్నులు ఈ నెల 31లోపు ఏకమొత్తంలో ఒకే సారి చెల్లించిన వారికి వడ్డీపై 50 శాతం రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. కావున పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఏప్రిల్ 1 నుండి సదరం స్లాట్ లు పున:ప్రారంభం

**డా. ఎ. సిరి, ఐఏఎస్, డైరక్టర్, సెకండరీ హెల్త్ శాఖ**

**విజయవాడ మార్చి 25 (వార్తాప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో సదరం స్లాట్ లు ఏప్రిల్ 1 నుండి తిరిగి ప్రారంభం అవుతాయని రాష్ట్ర సెకండరీ హెల్త్ శాఖ డైరక్టర్ డా. ఎ సిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగుల పెన్షనర్ల వెరిఫికేషన్ కారణంగా జనవరిలో విడుదల కావలసిన సదరం స్లాట్ లు నిలిపివేయబడ్డాయన్నారు. దివ్యాంగ సంఘాల విజ్ఞప్తుల మేరకు, వెరిఫికేషన్ తో పాటు స్లాట్ లను తిరిగి ప్రారంభించి, అర్హులైన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఈ స్లాట్ లు ఎంపిక చేసిన ఏరియా, జిల్లా, టీచింగ్ ఆసుపత్రులు/జీజీహెచ్ లలో ప్రతి మంగళవారం అందుబాటులో ఉంటాయన్నారు. ఏప్రిల్ 1 నుండి ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని వివరించారు.

## పార్లమెంట్ సాక్షిగా గిరిజన ఎంపీకి అవమానం

**- అరకు కాఫీస్టాల్ ప్రారంభోత్సవంలో వివక్ష- దీనిపై లోక్‌సభ స్పీకర్‌కు ఫిర్యాదు - అరకు ఎంపీ తనూజారాణి వెల్లడి**

**ఢిల్లీ:**పార్లమెంట్‌లో అరకు కాఫీస్టాల్ ప్రారంభోత్సవానికి స్థానిక పార్లమెంట్ సభ్యురాలిగా తనపట్ల వివక్ష చూపడం, కనీసం ఆహ్వానం లేకపోవడం అత్యంత బాధాకరమని అరకు ఎంపీ డాక్టర్ తనూజారాణి ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఎంపీలు పిల్లి సుభాష్‌చంద్రబోస్, గొల్ల బాబూరావులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటి పార్లమెంట్‌లోనే అణగారిన, వెనుకబడినవర్గాలకు అవమానం జరగడం దారుణమని అన్నారు. గిరిజన ఎంపీనైనందుకే అవమానించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి ఆహ్వానించలేదా అని ప్రశ్నించారు. దీనిపై స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఆమె ఏమన్నారంటే...అరకు కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతి ఉంది. అటువంటి కాఫీస్టాల్‌ను పార్లమెంట్‌లో ప్రారంభించే సందర్భంగా కనీసం అరకు ఎంపీగా ఉన్న నాకు ఆహ్వానం వస్తుందని ఆశించాను. అలాగే కనీసం కాఫీగింజలను పండించే పదిమంది గిరిజన రైతులను ఈ కార్యక్రమానికి పిలిస్తే, అద్భుతమైన ఈ కాఫీ రుచుల వెనుక వారి శ్రమ ప్రపంచానికి తెలిసేది. అరకుకే ప్రత్యేకమైన గిరిజన థింసా నృత్యాన్ని కూడా ఈ సందర్భంగా ప్రదర్శించి వుంటే జాతీయ స్థాయిలో గిరిజన సంస్కృతికి ఒక పరిచయ వేదికగా మారేది. అరకు అంటే కేవలం కాఫీ మాత్రమే కాదు సహజసిద్ధమైన ఔషధగుణాలు ఉన్న పసుపు, అరుదైన సుగంధద్రవ్యాలు కూడా. ఇవ్వన్నీ పార్లమెంటేరియన్‌లకు పరిచయం చేసే సందర్భంగా ఆ కాఫీస్టాల్ ప్రారంభోత్సవం ఉండేది. కానీ దీనికి భిన్నంగా కేవలం ఎంపిక చేసుకున్న వారితోనే ఈ స్టాల్‌ను ప్రారంభించారు. కావాలనే స్థానిక ఎంపీగా ఉన్న నాకు ఆహ్వానం లేకుండా చేశారు. దీనిపై స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తున్నాము. అలాగే ప్రధానమంత్రికి లేఖ రాస్తున్నాము. ఈ వివక్షపై పార్లమెంట్ నుంచి సమాధానం వస్తుందని ఆశిస్తున్నాను.

**రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు మాట్లాడుతూ..**పార్లమెంట్‌లో అరకు కాఫీస్టాల్ ప్రారంభోత్సవంకు ఏపీ నుంచి రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణి, ఏపీకి చెందిన కొందరు ఎంపీలను ఆహ్వానించారు. స్టాల్ ప్రారంభించిన తరువాత స్పీకర్ సహా ఎంపీలు కాఫీని సేవించి, దాని రుచిని గురించి ప్రశంసించారు. ఈ సందర్భంలో స్థానిక అరకు ఎంపీని ఎందుకు ఆహ్వానించలేదని ఎవరూ ప్రశ్నించకపోవడం దారుణం. గిరిజన మహిళ కావడం వల్లే ఆమెను అవమానించేందుకు ఆహ్వానించలేదా? వైయస్ఆర్‌సీపీ నుంచి గెలవడం వల్లే పిలవలేదా? పార్లమెంట్‌లోనే ఇటువంటి పరిణామాలు బాధాకరమన్నారు.

## సోనాలిసూద్ పరిస్థితి ఇప్పుడెలా ఉంది?



ప్రముఖ నటుడు సోనూసూద్ ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్‌గా వరుస సినిమాలు చేస్తున్నాడు. కేవలం విలన్‌గా మాత్రమే కాకుండా హీరోగానూ సినిమాల్లో నటిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవలే సోనూసూద్ హీరోగా నటించిన సినిమా విడుదలైంది. మరో వైపు సోనూసూద్ వరుస సినిమాల్లో నటిస్తూనే ఉన్నాడు. ఎప్పుడూ సినిమాలు, సేవా కార్యక్రమాలతో వార్తల్లో నిలిచే సోనూసూద్ ఈసారి ఆయన భార్య సోనాలి సూద్ యాక్సిడెంట్ కారణంగా వార్తల్లో నిలిచాడు. యాక్సిడెంట్ వార్తలు రాగానే అంతా షాక్ అయ్యారు. ఫ్యాన్స్‌లో ఎక్కువ శాతం మంది సోనూసూద్ ఆ సమయంలో కారులోనే ఉన్నాడా అనే అనుమానాలు వ్యక్తం చేయడంతో పాటు సోషల్ మీడియాలో ఆయన యోగ క్షేమాల గురించి వాకబు చేశారు.కారు ప్రమాదం జరిగిన సమయంలో సోనూసూద్ అందులో లేడని తేలిపోయింది. సోనాలి సూద్‌తో పాటు ఆమె సోదరి, సోదరి కుమార్తె మాత్రమే ఉన్నారట. ముంబై- నాగపూర్ హైవేపై ఈ సంఘటన జరిగింది. సోనాలి కారును డ్రైవ్ చేస్తున్న సమయంలో ప్రమాదం జరిగినట్లు స్థానిక పోలీసులు తెలియజేశారు. ట్రక్‌ను సోనాలి సూద్ ప్రయాణిస్తున్న కారు ఢీ కొట్టింది. వెంటనే బెలూన్స్ ఓపెన్ కావడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు అంటున్నారు. కారు ఎక్కువ వేగంతో వెళ్లని కారణంగా ప్రాణాలకు ప్రమాదం జరగలేదని, సోనాలికి స్వల్ప గాయాలు అయ్యాయని, ఆమె సోదరి, సోదరి కూతురుకు సైతం స్వల్ప గాయాలు అయినట్లుగా తెలుస్తోంది.సోనాలి సూద్‌ను వెంటనే స్థానికులు ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. ప్రాథమిక చికిత్స అనంతరం తిరిగి ముంబైలోని ప్రముఖ ఆసుపత్రికి తరలించారని ముంబై వర్గాల టాక్. సోనాలితో పాటు, ఆ కారులో ప్రయాణించిన ముగ్గురికి ఎలాంటి ప్రమాదం లేదని, ముగ్గురికి ప్రాణాపాయం లేదని వైద్యులు తేల్చి చెప్పారు. ప్రాణాపాయం లేకపోవడంతో సోనూసూద్ అభిమానులతో పాటు అంతా ఊపిరి పీల్చుకుంటున్నారు. సోనూ సూద్, సోనాలి ల వివాహం 1996లో జరిగింది. వీరికి ఇద్దరు కొడుకులు ఉన్నారు. సోనూసూద్ సొంత బ్యానర్ ఉన్న విషయం తెల్సిందే. ఆ బ్యానర్‌లో నిర్మాణం అయ్యే సినిమాల బాధ్యతను సోనాలి చూసుకుంటూ ఉంటుంది.కరోనా సమయంలో సోనూసూద్ చేసిన సహాయ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాల్లో సోనాలి పాత్ర కీలకం అంటూ ఉంటారు. వేలాది మంది ప్రాణాలు కాపాడిన సోనూసూద్‌కి లక్ కలిసి వచ్చిన సోనాలికి పెద్ద ప్రమాదం జరిగినా ఇబ్బంది ఏమీ లేదని సోషల్ మీడియాలో ఆయన అభిమానులు మాట్లాడుకుంటూ ఉన్నారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం సోనూసూద్ భార్య గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. సోనూసూద్‌ను ట్యాగ్ చేస్తూ సోనాలి హెల్త్ అప్డేట్‌ను అడుగుతున్నారు. రియల్ హీరో సోనూసూద్ భార్యకు జరిగిన యాక్సిడెంట్ టాక్ ఆఫ్ ది ఇండియాగా మారింది

## ఉప సర్పంచ్ ఎన్నికల నిమిత్తం ఓరియంటేషన్ ప్రోగ్రాం

**ఎన్టీఆర్ జిల్లా గ్రామ పంచాయతీ అధికారి లావణ్య కుమారి**



**విజయవాడ:మార్చి 25 (వార్తాప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా గ్రామ పంచాయతీ అధికారి లావణ్య కుమారి ఉప సర్పంచ్ ఎన్నికల నిమిత్తము ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఈనెల 27వ తారీఖున జరగనున్నఉపసర్పంచ్ ఎన్నికలు,జరుగు గ్రామ పంచాయితీల ప్రిసైడింగ్, అధికారులు మరియు డివిజనల్ పంచాయతీ అధికారి హాజరై ఓరియంటేషన్ కార్యక్రమం లో, సూచనలు సలహాలు ఎలా నిర్వహించాలి అనే పలు అంశాలపై,డివిజనల్ పంచాయతీ అధికారి, జి ఎల్ ఎల్ వి ఎన్ రాఘవన్ ,మరియు జిల్లా పంచాయతీ అధికారి, సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది ఎన్టీఆర్ జిల్లాలో జి. కొండూరు మండలం కట్టుబడి పాలెం వత్సవాయి మండలం మంగొ లు, ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం విజయవాడ రూరల్ మండలం , రామవరప్పాడు, ఉప సర్పంచ్ ఎన్నిక లు ఈనెల 27వ తేదీన జరగనున్నాయని,జిల్లా పంచాయతీ అధికారి పి .లావణ్య కుమారి ప్రకటనలో తెలియజేశారు

## జాతకంలో దోషమా.. జీవితంలో సమస్యలా.. ఈ గణపతి ఆలయాల్లో ఒక్కదానికి దర్శించినా చాలు సమస్యలు మాయం..



హిందూ మతంలో వినాయకుడిని విఘ్నాలకధిపతిగా భావించి మొదట పూజను చేస్తారు. శివ పార్వతుల తనయుడు వినాయకుడిని గణేశుడు, గణపతి, విఘ్నేశ్వరుడు, గణనాథుడు, పిల్లైయార్ వంటి వివిధ పేర్లు ఉన్నాయి. భారతదేశంలో గణపతికి అంకితం చేయబడిన అనేక ఆలయాలు ఉన్నాయి. వీటిని సందర్శించడం ద్వారా కోరిన కోరికలు నెరవేరుతాయి. ఈ గణపతి ఆలయాలను సందర్శించడం ద్వారా అన్ని దోషాలు తొలగిపోతాయి. ఆగిపోయిన పని పూర్తవుతుంది. ఈ దేవాలయాలు ఎక్కడ ఉన్నాయి? పూజ ప్రాముఖ్యత ఏమిటో ఈ రోజు తెలుసుకుందాం..దేవతల్లో ప్రథమ పూజ్యుడైన గణేశుడిని నిర్మలమైన భక్తి, విశ్వాసంతో పూజిస్తే.. అతని పనులన్నీ పూర్తి అవుతాయి. జీవితం సంతోషంగా ఉంటుంది. గణపతిను పూజించడం ద్వారా.. జీవితంలోని అన్ని అడ్డంకులు తొలగిపోయి.. సుఖ సంతోషాలు కలుగుతాయి. గజాననుడిని పూజించే వారు జీవితంలోని ప్రతి రంగంలోనూ ఆశించిన విజయాన్ని పొందుతారు. గణేశుడిని జ్ఞానానికి, తెలివికి అధిపతిగా భావిస్తారు. భారతదేశంలో గణపతికు అంకితం చేయబడిన అనేక దేవాలయాలు ఉన్నాయి. వీటిని సందర్శించడం ద్వారా కోరిన కోరికలు నెరవేరుతాయి. ఈ దేవాలయాలు ఎక్కడ ఉన్నాయి? గణపతి పూజ ప్రాముఖ్యత ఏమిటి తెలుసుకుందాం..ప్రేమ గణపతి ఆలయం (జోధ్‌పూర్): గణేశుడి ఆలయం రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ నగరంలో ఉంది. ఈ ఆలయంలో ప్రార్థనలు చేయడం ద్వారా పెళ్లి జరుగుతుందని నమ్ముతారు. ముఖ్యంగా ప్రేమికులు భారీ సంఖ్యలో తమ ప్రేమను గెలిపించమని కోరుకుంటూ గణపతి ఆలయానికి చేరుకుంటారు. గణపతికి తమ ప్రియమైన వ్యక్తి పేరుతో దరఖాస్తులు చేసుకుంటారు. ఇక్కడ గణపయ్య జంటలను కలిపే దైవంగా ప్రసిద్ధి పొందాడు. అందుకే ఈ ఆలయానికి ఇష్కియా గణేష్ మందిర్ అని పేరు పెట్టారు. బుధవారం ఈ ఆలయంలో ప్రేమికుల ఉత్సవంలా కనిపిస్తుంది. ప్రేమికులు తమ కోరికలతో బప్పాఆలయానికి చేరుకుంటారు.ఖజ్రానా ఆలయం (ఇండోర్): మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఉన్న ఖజ్రానా ఆలయం గణపతి పూజకు చాలా ప్రత్యేకమైనది. ఈ పవిత్ర క్షేత్రంలో గణపతి బుద్ధి, సిద్ధిలతో పూజలను అందుకుంటున్నాడు. ఈ ఆలయాన్ని మహారాణి అహిత్యబాయి హెూల్కర్ నిర్మించారు. ఈ ఆలయాన్ని సందర్శించే ఏ భక్తుడి దుఃఖాన్నైనా విఘ్నహర్త మూర్తి తొలగిస్తుందని, అతని కోరికలను కూడా తీరుస్తాడని నమ్మకం. గణపతి భక్తులు ఏడాది పొడవునా ఖజ్రానా ఆలయానికి భారీ సంఖ్యలో చేరుకుంటారు. గణపయ్యకు భారీగా కానుకలను, విరాళాలను సమర్పిస్తారు.దగడుషేత్ హల్వాయి గణపతి దేవాలయం (పూణే): పూణేలోని సుందర్ నగర్‌లో ఉన్న దగడుషేత్ హల్వాయి గణపతి ఆలయం అద్భుతాలతో నిండి ఉంది. ఇక్కడ ఏడాది పొడవునా భక్తుల రద్దీ నెలకొంటుంది. ఈ గణపతి ఆలయాన్ని దగ్దుసేత్ హల్వాయి నిర్మించాడని నమ్ముతారు. బంగారంతో చేసిన గణపతి బప్ప విగ్రహాన్ని చూసే ఏ భక్తుడికైనా అతని కష్టాలన్నీ తొలగిపోతాయని, అతని కోరికలు కూడా నెరవేరుతాయని నమ్మకం. వినాయక చవితి సమయంలో ఈ ఆలయ అందం చూడదగ్గది.మోతి దుంగ్రి ఆలయం (జైపూర్): ఈ గణపతి ఆలయం రాజస్థాన్ రాజధాని జైపూర్ లోని చాంద్‌పోల్ ప్రాంతంలో ఉంది. గణపతి అంకితం చేయబడిన ఈ ఆలయంపై భక్తులకు అపారమైన నమ్మకం ఉంది. ఆలయంలో బప్పాకు పెసరపప్పు లడ్డులను నైవేద్యంగా పెడతారు. మోతీ దుంగ్రీ ఆలయంలో 800 సంవత్సరాల పురాతన గణపతి విగ్రహం ఉంది. గణపతికి శనగలు నైవేద్యం పెట్టి అలంకరిస్తారు. కొత్త వాహనాలను ఈ ఆలయంలో పూజలను చేస్తారు. ఈ ఆలయంలో కొత్త వాహనాన్ని పూజిస్తే.. ప్రమాదం జరిగే అవకాశాలు చాలా తక్కువ అని నమ్ముతారు.సిద్ధి వినాయక ఆలయం (ముంబై): దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని సిద్ధివినాయక ఆలయం దేశంలోని ప్రసిద్ధ ఆలయాలలో ఒకటి. సిద్ధివినాయకుడి ద్వారంలోపల ఒకసారి అడుగు పెట్టిన భక్తుడు.. ఖాళీ చేతులతో తిరిగి రాడని నమ్ముతారు. గణపతి ఆశీర్వాదంతో ఎంత పెద్ద సమస్య అయినా కూడా క్షణాల్లో పరిష్కారమవుతాయి. సామాన్యులే కాదు బాలీవుడ్, టీవీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు, సెలబ్రేటీలు కూడా ఈ ఆలయానికి చేరుకొని తమ కోరికలను గణపతికి చెప్పుకుంటారు. ఈ ఆలయం దేశంలోని అత్యంత ధనిక దేవాలయాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. భారీ సంఖ్యలో భక్తులు గణపతికి వివిధ రకాల కానుకలను, నైవేద్యాలు సమర్పిస్తారు.

## నితిన్ 'రాబిన్ హుడ్' సెన్సార్ టాక్.. ఇది మ్యాటర్!




యూత్‌ఫుల్ మాస్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న 'రాబిన్ హుడ్' మూవీ ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్ అయిపోయింది. నితిన్, శ్రీలీల జంటగా తెరకెక్కిన ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహించాడు. 'భీష్మ' సినిమా తర్వాత వీరి కాంబినేషన్‌లో వస్తుండటంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ముఖ్యంగా ట్రైలర్, టీజర్, సాంగ్స్ అన్నీ సూపర్ హిట్ టాక్ తెచ్చుకోవడంతో ఈ సినిమా మీద హై బజ్ క్రియేట్ అయింది.ప్రమోషన్స్ పరంగా ఈసారి మూవీ టీమ్ కొత్త స్ట్రాటజీ ఎంచుకుంది. అంతర్జాతీయ క్రికెటర్ డేవిడ్ వార్నర్‌ను సినిమాలో గెస్ట్ రోల్‌లో చూపిస్తూ, ఓ ప్రత్యేక లుక్, చిన్న క్లిప్ ద్వారా సినిమాకు ఫుల్ అటెన్షన్ తెచ్చారు. ట్రైలర్ రిలీజ్ సమయంలోనూ వార్నర్ హాజరై సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ఇదే అంశాన్ని క్యాష్ చేసుకునేలా ప్రమోషన్ ప్లాన్ చేశారు. క్రికెట్ ఫ్యాన్స్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్‌ను కూడా ఆకట్టుకునేలా ఈ సినిమా ప్రచార కార్యక్రమాలు సాగుతున్నాయి.ఇదిలా ఉండగా, తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు సర్టిఫికెట్ జారీ చేసింది. అంతేకాదు, ఈ సినిమా రన్ టైమ్ రెండు గంటల 36 నిమిషాలు ఉండగా, కమర్షియల్ ఎంటర్టైనర్‌కు ఇది బాగా సరిపోతుందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. సెన్సార్ టాక్ ప్రకారం ఫస్ట్ హాఫ్ లో హై వోల్టేజ్ సీన్స్ తో, కామెడీ ప్రధానంగా ఉండగా, రెండో భాగంలో టర్నింగ్ పాయింట్స్, ట్విస్ట్‌లు ప్రేక్షకులను బాగా ఎంగేజ్ చేస్తాయని తెలుస్తోంది.నితిన్, వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్‌ల మధ్య వచ్చే కామెడీ ఎపిసోడ్‌లు ఆడియన్స్‌ని థియేటర్‌లో ఓ పక్క నవ్విస్తూ మరో పక్క మాస్ ఫీల్ ఇస్తాయని తెలుస్తోంది. ముఖ్యంగా ఈ సినిమా స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉండనుందని ట్రేడ్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. నితిన్ క్యారెక్టర్‌లో వేరియేషన్స్, గెటప్స్, ఎమోషన్స్, యాక్షన్, కామెడీ అన్నీ సమపాళ్లలో ఉండటంతో ఓ పక్క కమర్షియల్ సటిస్ఫాక్షన్, మరోపక్క ఫ్రెష్‌నెస్ ఉంటుందని అంటున్నారు.ఇక డేవిడ్ వార్నర్ ఎంట్రీ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అతను వచ్చే సన్నివేశం కాస్త అనూహ్యంగా ఉండి, ప్రేక్షకుల్లో అలర్ట్ క్రియేట్ చేసేలా ఉంటుందని టాక్. అలాగే శ్రీలీల ఈ సినిమాలో చేసిన పాత్ర, డాన్స్‌లు, కామెడీ టైమింగ్ మరోసారి ఆమె టాలెంట్‌ను హైలైట్ చేస్తాయని సమాచారం. జివి ప్రకాష్ కుమార్ అందించిన నేపథ్య సంగీతం సినిమాకి మరింత బలంగా నిలుస్తుందట. ఇప్పటికే విడుదలైన పాటలు యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్‌తో ట్రెండ్ అవుతున్నాయి. మొత్తంగా సెన్సార్ టాక్, ఇండస్ట్రీలో ఉన్న బజ్ ప్రకారం చూస్తే 'రాబిన్ హుడ్' సినిమా నితిన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ గ్రాసర్‌గా నిలిచే అవకాశాలున్నాయన్న చర్చ బలంగా సాగుతోంది.

## కూలీలతో కలిసి ఉపాధి హామీ పనులలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 25 (వార్తాప్రభ ప్రతినిధి)** టేకులపల్లి మండలం లో జరుగుతున్న పలు ఉపాధి హామీ కూలి పనులను స్వయంగా వెళ్ళి పరిశీలించిన కలెక్టర్.. కూలీలతో కలిసి పలుగు పార పట్టి కాసేపు మట్టి తవ్వి పోశారు.మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ టేకులపల్లి మండలం బోడు గ్రామ పంచాయతీ నందు జరుగుచున్న రైతు సమ్మయ్య ఫారం పాండు పనిని పరిశీలించి కూలీలతో పాటు సరదాగా సుమారు 45 నిమిషాలు పనిచేసినారు. మరియు పక్కనే జరుగుతున్న రహదారి నిర్మాణం పనిని పరిశీలించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు మరియు ప్రతి కుటుంబం 100 రోజులు పూర్తి చేసుకోవాలని, ప్రతిరోజు ప్రతి కూలి 300 రూపాయలు కొలతల ప్రకారం పని చేసుకోవాలని ఎక్కువ గంటలు పని చేయాలని, మరియు ఎండాకాలం దృష్ట్యా ఉదయాన్నే ఉపాధి పనులకు హాజరయ్యి పని చేసుకోవాలని కూలీలకు తెలియజేశారు. రైతులు రాబోయే రోజులలో నీటి ఎద్దడి దృష్ట్యా అందరూ ఫారం పాండు నిర్మాణాలను పెద్ద ఎత్తున నిర్మించుకోవాలని, మరియు ఎక్కువ ఆదాయం వచ్చే మునగ పంటల సాగును చేపట్టాలని రైతులకు తెలియజేశారు. మరియు ముగ్గురు రైతులు యాదగిరి, రవి మరియు శ్రీను లు సాగు చేస్తున్న 6 ఎకరాల మునగ తోట సాగును పరిశీలించి రైతులతో మాట్లాడినారు. మరియు సంతృప్తి వ్యక్తం చేసినారు. అనంతరం ఎర్రాయి గూడెం గ్రామ పంచాయతీ నందు ఉపాధి హామీ పథకంలో నూతనంగా నిర్మించిన రెండు పశువుల షెడ్లను గూగులత్ శాంతి మరియు బీమ్లు షెడ్ లను పరిశీలించి వీటిని పశువుల కొరకు సద్వినియోగం చేసుకోవాలని రైతులను ఆదేశించినారు.రైతులకు, అధికారులకు పలు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన , ఎంపీడీవో జి. రవీందర్, ఎంపిఓ గాంధీ ఎఫ్ఏ లు కార్యదర్శిలు మరియు ఇతర శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● నూర్ మసీదులో పవిత్ర రంజాన్ ప్రార్ధనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..



**గుడివాడ,మార్చి 25 (వార్తాప్రభ) :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే వెనిగండ్ల అన్నారు. స్థానిక నైజాంపేటలోనీ నూర్ మసీదులో పవిత్ర రంజాన్ మాస ప్రార్ధనల్లో సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. తొలుత ముస్లిం పెద్దలతో కలిసి ఎమ్మెల్యే రాము ఇఫ్తార్ విందును ప్రారంభించి.. విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాస ప్రార్ధనల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొంది, ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మైనార్టీ పెద్దలు షేక్ ఇబ్రహీం, షేక్ సర్కార్, షేక్ మౌలాలి, సయ్యద్ జబీన్, మహమ్మద్ రఫీ, అబ్దుల్ మున్వర్, మహమ్మద్ నూర్, కరీముల్లా, నూర్ (బచ్చా), రబ్బాని, సయ్యద్ గఫార్, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చెకూరు జగన్మోహన్రావు, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, మియాఖాన్ మసీదు అధ్యక్షుడు మహమ్మద్ వలి, నూరు మసీదు కమిటీ సభ్యులు, గుడివాడ పట్టణ మైనార్టీ పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# దాల్వా వరి పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలి



**కంకిపాడు,మార్చి 25 (వార్తాప్రభ) :** ధాల్వా వరి పంటను ప్రభుత్వమే సొసైటీల ద్వారా కొనుగోలు చేయాలని రైతులు వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. మండలంలోని తాహసిల్దార్ కార్యాలయంలోని తాహసిల్దార్ భవనారాయణకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ఈడుపుగల్లు, పునాదిపాడు, ఉప్పలూరు, కోలవెన్ను గ్రామాలకు చెందిన రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన దాల్వా వరి పంట వివరాలను తెలియజేసి, ఖరీఫ్ వరి సాగులో వర్షాలు కారణంతో పంటలు దెబ్బతిన్నాయని, దీనివలన ఆ నష్టాన్ని పుచ్చుకోవడానికి రెండో పంటను దాల్వావరి సాగు చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను కొనుగోలు చేయాలని పేర్కొన్నార

# గుంటూరు బాపనయ్యకు సీపీఎం నాయకుల నివాళులు..



**గుడివాడ,మార్చి 25 (వార్తాప్రభ) :** కామ్రేడ్ గుంటూరు బాపనయ్య 47వ వర్ధంతి గుడివాడ సిపిఎం పార్టీ ఆఫీసులో నిర్వహించారు. గుంటూరు బాపనేయ చిత్రపటానికి ఏసు పోగు ఎస్ఐ పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ గుంటూరు బాబు ఇలాంటి వ్యక్తులు ఈ సమాజానికి చాలా అవసరం అని, నీతి నిజాయితీతో నిబద్ధత పనిచేసే వ్యక్తులు ఉంటేనే సమాజంలో ఈరోజు ఈ తారతమ్యాలు తగ్గే పరిస్థితి ఉంటుందన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా, అనేక సార్లు వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షుడిగా కార్యదర్శిగా.. ఇలా అనేక పదవులు అలంకరించిన ఆ పదవులన్నిటికీ వర్ని తెచ్చిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేపాని కొండ, ఎల్ సురేంద్ర, సింగవరపు రాంబాబు, సంగుర్తి శ్రీనివాసరావు, బి సాంబశివరావు, వై వి సుబ్బారావు, వి కృష్ణ కిషోర్, అవినేని వెంకటేశ్వరరావు, గోపాలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 33, 34వ వార్డు నందు పీ4 కార్యక్రమం -వార్డు సభ




**గుడివాడ,మార్చి 25 (వార్తాప్రభ) :** పీ4 పోస్టర్ ఆవిష్కరణ -పేదరికం లేని సమాజం దిశగా ముందడుగు. రాష్ట్ర ప్రణాళిక శాఖ రూపొందించిన పీ4 పోస్టర్ (పబ్లిక్ -ప్రైవేట్ -పీపుల్స్) పేదరికం నిర్మూలనకు పీ4 సర్వే కీలకం.. స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యంలో భాగంగా 20% అత్యంత నిరుపేదల అభివృద్ధికి చర్యలు టాప్ 10% ప్రవాసులు, సంపన్నుల భాగస్వామ్యంతో సమాజ అభ్యున్నతి కొరకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపుమేరకు పట్టణంలోని అన్ని వార్డుల్లో జరుగుతున్న వార్డు సభలలో బుధవారం 33, 34 వార్డుకు సంబంధించిన వార్డు కార్యక్రమాన్ని గుడివాడ మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ పి. శ్రీనివాసరావు గారు పాల్గొని పీ4 కార్యక్రమం గురించి వార్డు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోడూరు ప్రభు, బూరాడ మధుసూదన్ రావు, ముదేడ్ల శ్రీధర్, సాయి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ఓబి నిర్మాణ పనులకు.. అనుమతులు మంజూరు : ఎమ్మెల్యే రాము

● ఎన్.హెచ్.ఏ అధికారులతో సమావేశమైన..ఎమ్మెల్యే ● ఆర్ఓబి నిర్మాణంలో అడ్డంకులు అధిగమించడానికి చర్యలు..

**గుడివాడ,మార్చి 25 (వార్తాప్రభ) :** గుడివాడలో ఆర్ఓబి నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలో చర్యలు తీసుకుంటున్నామని.. పూర్తి స్థాయిలో పట్టణంలోని రోడ్ల అభివృద్ధికి సన్నాహాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. రాజేంద్రనగర్ లోని తన స్వగృహంలో జాతీయ రహదారుల అథారిటీ అధికారులతో.. ఆర్ఓబి నిర్మాణ పనులపై ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనుల పురోగతిని అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న రైల్వే గేట్లపై నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. ఈ క్రమంలో ఇప్పటికే రైల్వే శాఖ నుండి సాంకేతిక అనుమతులు వచ్చాయని, ఇతర అనుమతులు మంజూరుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రధానంగా గేట్ల పై బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలు పెట్టిన తర్వాత.. అత్యధిక రోజులు గేట్లు మూయాల్సి వస్తుందని, గేట్ల మూసి ఉంచే రోజులను తగ్గించడమే కాక, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా చివరి దశకు చేరుకున్న 216 జాతీయ రహదారిని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా గుడివాడ బస్టాండ్ సెంటర్ నుండి వాసవి చౌక్, మార్కెట్ సెంటర్, బంటుమిల్లి రోడ్డు మీదుగా బైపాస్ రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ పై.. టైయిలింగ్ ఏర్పాటు పనులు, ఐఎంఏ రహదారి అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. సంజీవ రాయుడు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. శరత్ చంద్ర, ప్రాజెక్టు మేనేజర్ ఎన్. శ్రీనివాస్, టీం లీడర్ దివాకర్, రెసిడెంట్ ఇంజనీర్ బి. నిరంజన్ రావు, వల్లభనేని కన్స్ట్రక్షన్స్ ఎండి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ప్రోత్సాహాలకు "ఉద్యం" రిజిస్ట్రేషన్ తప్పనిసరి - ముడా చైర్మన్ మట్టా ప్రసాద్



**గుడివాడ,మార్చి 25 (వార్తాప్రభ) :** ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు మరియు వారికి వివిధ రాయితీలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుంది. అందులో భాగంగా ఇంతవరకు ఉద్యం రిజిస్ట్రేషన్ తీసుకొని సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు ఉద్యం రిజిస్ట్రేషన్ పోర్టల్ నందు నమోదు చేయడం కోసం జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ఏపీ ఎన్జీవో భవనం, గుడివాడ నందు ఉద్యం రిజిస్ట్రేషన్ క్యాంప్ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ మట్టా ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇవ్వటం జరిగింది. మరియు జిల్లా పరిశ్రమలు కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్ వెంకట్రావు పాల్గొని కేంద్ర ప్రభుత్వం వారు సూక్ష్మ చిన్న పరిశ్రమల వృద్ధిలో భాగంగా ఏపీ మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ (ఎమ్మెస్ఎమ్మీ) డెవలప్మెంట్ కార్పొరేషన్ లో భాగంగా ఆర్ఏఎంపి ప్రోగ్రాం ద్వారా అందిస్తున్న వివిధ ప్రోత్సాహకాలను ఉపయోగించుకుని ఎమ్మెస్ఎమ్మీ సెక్టార్ అభివృద్ధి చెందాల్సిందిగా ఆకాంక్షించారు. ప్రభుత్వం వారు ప్రాధాన్యతా రంగంలోని ఎమ్మెస్ఎమ్మీ లకు అందించే వివిధ రుణ సదుపాయాలు మరియు సబ్సిడీల ద్వారా లబ్ధి పొందేందుకు ఉద్యం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తప్పనిసరి కావున ప్రతి పారిశ్రామిక మరియు వ్యాపారవేత్తలంతా తమ యూనిట్స్ కు సంబందించి ఉద్యం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ తప్పనిసరిగా పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఎంపిడిఓ విష్ణుప్రసాద్, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ మనోజ్, సిఐటియు పట్టణ కార్యదర్శి లక్ష్మణ రావు, డిస్ట్రియాల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అబ్దుల్ హమీద్, కార్యదర్శి అబ్దుల్ ఖుద్దూస్ లు పాల్గొని ప్రభుత్వం వారు అందించు సహకారం ఉపయోగించుకుని ప్రతి ఒక్కరు లబ్ధి పొందాలని సూచించారు.

# గో ఆధారిత సహజ వ్యవసాయం మానవాళికి ఎంతో మేలు - శ్యామల దేవదత్



**పెనుగంచిప్రోలు,మార్చి 25 (వార్తాప్రభ) :** పురుగుల మందులకు బదులుగా గో ఆధారిత వ్యవసాయం ఎంతో మేలని ఆంధ్ర ప్రదేశ్ సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ అథారిటీ చైర్మన్ శ్యామల దేవదత్ పేర్కొన్నారు, పెనుగంచిప్రోలు పాత సినిమా హాల్ సెంటర్ లో వున్న రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం గోఆధారిత సహజ వ్యవసాయం పై సదస్సు నిర్వహించారు,ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు నెట్టం రఘురాం తో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువులు వాడటం వల్ల మన ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉండాలంటే రసాయన రహిత వ్యవసాయం చేయాలని సూచించారు. రసాయనిక ఎరువుల తో భూమిలో సారం తగ్గి పంట దిగుబడి రాదని పేర్కొన్నారు. ఆవు మూత్రం, పేడతో జీవామృతం, కషాయాలు తయారు చేసుకుని వ్య వసాయం చేసుకోవచ్చని సూచించారు. నెట్టెం రఘురాం మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంతో ప్రకృతి, పశుసంపదలు పరిరక్షించబడతాయని సహజ పద్ధతిలో చేసే వ్యవసాయానికి ప్రకృతి పులకించి పోతుందన్నారు. రసాయన ఎరువులు పురుగుమందులతో భూమి ఉత్పాదక శక్తి తగ్గిపోతుందని భూ పరిరక్షణ కోసం గోదారిత వ్యవసాయం ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ కు ప్రకృతి వ్యవసాయం చేసేందుకు రైతులు ముందుకు రావాలన్నారు.పద్మ శ్రీ అవార్డు గ్రహీత రైతు నేస్తం చైర్మన్ వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంతో పశు సంపద అత్యంత ప్రాధాన్యత ఉందని , దీంతో పంటలు కూడా ఆశించిన స్థాయిలో పెరుగుతాయన్నారు. ప్రకృతి వ్యవసాయంతో నేల సారవంతం పెరిగి తెగుళ్లను నియంత్రించడానికి, కృత్రిమ పురుగుమందులు, కలుపు సంహారకాలు , ఎరువుల వాడకాన్ని పూర్తిగా నివారిస్తుందన్నారు. బదులుగా, ఇది కంపోస్ట్, ఎరువు మరియు కవర్(మల్టీ క్రాప్)పంటల వంటి సహజ ప్రత్యామ్నాయాలపై ఆధారపడుతుందన్నారు. మల్టీ క్రాప్ సాగు చేయడంతో ఓ పంట ఇంకో పంటకు ఏ విధంగా రక్షణ నిస్తుందో వివరించారు. గో ఆధారిత సేంద్రియ వ్యవసాయమే మనవాళ్ళకి ఎంతో మేలు చేస్తుందన్నారు.సేంద్రియ పద్ధతుల్లో తెగుళ్లను నియంత్రించడానికి ప్రయోజనకరమైన కీటకాలు, పక్షులు , ఇతర జీవులు బయోలాజికల్ పెస్ట్ కంట్రోల్ ఉపయోగించబడతాయన్నారు. ప్రకృతికి పర్యావరణానికి వర్ష సంపదకు పశు సంపదకు మానవాళి మనుగడకు ఎంతో ఉపయోగమైన సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. అనంతరం 108 మంది ఉత్తమ రైతులను ఘనంగా సత్కరించారు, ఈ సమావేశంలో జడ్పిటిసి పూట్ల నాగమణి, దక్షిణ రాష్ట్రాల సేంద్రియ రైతుల శిక్షకులు బసంపల్లి టీం నాగరాజు, మండల టిడిపి అధ్యక్షులు చింతల సీతారామయ్య,మాజీ ఎంపీపీ వేగినేటి గోపాలకృష్ణమూర్తి,మాజీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ కర్ల వెంకటనారాయణ,మాజీ సర్పంచ్ జిల్లేపల్లి, సుదీర్ బాబు,మాజీ జెడ్ పీ టి సి. గజ్జి కృష్ణ మూర్తి షేక్ రంజాన్ రమేష్, కాకాని బ్రహ్మం, కుదుముల వెంకటరామిరెడ్డి కొత్తపలి, సతీష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు..

# రెవెన్యూ రికార్డుల నిర్వహణలో జిల్లాను ప్రధమ స్థానంలో నిలపాలి: జెసి నిషాంతి





**అమలాపురం,మార్చి 25 (వార్తాప్రభ) :** భూ పరిపాలన వ్యవ హారాలు చూసే అతి ముఖ్యమైన వ్యవస్థ రెవెన్యూ వ్యవస్థని ఈ వ్యవస్థలో జవాబుదారితనం అంకితభావం నిబద్ధతతో పనిచేస్తూ రెవెన్యూ రికార్డులు నిర్వ హణలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి రెవెన్యూ సిబ్బందికి సూచించారు.కలెక్టరేట్ నందు రెవెన్యూ ఉద్యోగులతో జిల్లా జాయింట్ కలెక్టర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించి భూపరిపాలన అంశాల ఫైలింగ్ నిర్వహణ విధి విధానాల పట్ల పరిపూర్ణ మైన అవగాహనను పెంపొందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రిపోర్టులు స్పష్టతతో తయారు చేసేందుకు అందుబా టులో ఉన్న సాంకేతికత ను జోడిస్తూ పారదర్శ కంగా రూపొందించాలని ఆదేశించారు ప్రజా అవసరాల కోసం ప్రభు త్వం భూమి సేకరణకు ఈ రికార్డులే ఆధారమ న్నారు. భూ రికార్డులు, పన్ను రికార్డులు,ఆస్తి రికార్డులు, ఇతర సంబంధిత పత్రాలను నిర్వహించే ప్రక్రియ రెవెన్యూ శాఖ ముఖ్యమైన బాధ్యతని ఇది పౌరులకు ప్రభుత్వానికి ముఖ్యమైన సమాచారాన్ని అంది స్తుందన్నారు. గ్రామస్థాయి వీఆర్వో నుండి కలెక్టరేట్ వరకు రెవెన్యూ సంబంధిత నివేదికలు సకాలంలో ప్రాపర్గా స్పష్టతతో రికార్డులు రూపొందించి సమర్పించాలన్నారు. క్షేత్రస్థాయి నుండి భూ సమస్యలపై సంబంధిత తహాశీల్దారు ఆర్డీవోలు విచారించి స్పెసిఫిక్ రిమార్కులతో కలెక్టరేట్ సమర్పించాలని ఆదేశించారు తద్వారా రెవెన్యూ సిబ్బంది సామర్థ్యాలను నాలెడ్జి పెంపొందించుకుంటూ డ్రాఫ్టింగ్లో అక్షర దోషాలకు తావు లేకుండా సాంకేతికతను జోడిస్తూ కచ్చితత్వంతో కూడిన నివేదికలను సమర్పించాలన్నారు. కోర్టు కేసులు పరిష్కారం విషయంలో కంటెంట్ కు జాప్యాలకు తావు లేకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేస్తూ భూ పరిపాలన అంశాల నిర్వహణ తీరు పట్ల భూ యజమానులకు విశ్వసనీయతను పనులు సకాలంలో జరుగుతాయననే నమ్మకాన్ని పెంపొందించే దిశగా పనిచేయాలన్నారు. రికార్డులను భౌతికంగా, డిజిటల్ గా భద్రపరచాలన్నారు. రికార్డులను క్రమబద్ధంగా సులభంగా అందుబాటులో ఉండేలా నిర్వహించాలన్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని తద్వారా సమాచారం ఖచ్చితంగా ఉంటుంద న్నారు.పౌరులు ఇతర సంబంధిత వ్యక్తులు రికార్డులను సులభంగా యాక్సెస్ చేయగలగా లన్నారు.రికార్డులను డిజిటలైజ్ చేయడం వల్ల వాటిని నిర్వహించడం యాక్సెస్ చేయడం సులభం అవుతుందన్నారు. భూమి యాజమాన్య హక్కుల విషయంలో వివాదం తలెత్తినప్పుడు రికార్డు ఆఫ్ రైట్ ను ప్రామాణికంగా పరిగ ణిస్తారన్నారు.డిఆర్ఓ బిఎల్ఎన్.రాజకుమారి మాట్లాడుతూ పూర్తి సమన్వయంతో భూ పరిపాలన,ఎన్నికల నిర్వహణ, కోర్టు కేసుల పరిష్కారం అంశాలలో నైపుణ్యాలను పెంపొం దించుకుని మెరుగైన సేవలను అందించాల న్నారు.కలెక్టరేట్ పరి పాలనాధికారి కడలి కాశీ విశ్వేశ్వరరావు ప్రతి సీటుకు సంబంధించి ఉద్యోగుల జాబ్ చార్టు ప్రకారం నిర్వహించాల్సిన విధివిధానాల పట్ల పరి పూర్ణమైన అవగాహ నను కల్పించారు.ఈ కార్య క్రమంలో సెక్షన్ సూపరింటెండెంట్లు శివరాజ్,రమణ కుమారి ఉప తహాశీల్దార్లు వంశీ,ఏసుబాబు, సిబ్బంది భరత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల కలెక్టర్ల తొలిరోజు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టవచ్చు. రూ.3.27 లక్షల కోట్లతో రాష్ట్ర బడ్జెట్ను ప్రవేశపట్టాం. వచ్చే ఏడాదికి 15 శాతం తగ్గకుండా జీఎస్డీపీ సాధించేలా కలెక్టర్లు కృషిచేయాలి. 2014-19 మధ్య 13.5 శాతం గ్రోత్ రేట్ ఉంటే 2019-24 మధ్య 10.32 శాతానికి తగ్గింది. 2024-25 మధ్య 12.02 గ్రోత్రేట్ సాధించాం. 1 శాతం గ్రోత్ రేట్ పెరిగితే రూ.15 వేల కోట్ల ఆదాయం వస్తుంది. 2047 నాటికి రూ.54.60 లక్షల తలసరి ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నాం. తలసరి ఆదాయం 2023-24 మధ్య రూ.2.66 లక్షల ఉంటే, 2024-25 మధ్య రూ.2.98 లక్షలకు పెరిగింది. స్వర్ణాంధ్ర విజన్లో రూ.308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని ఆవిష్కరించాలనేది మన సంకల్పం.

# దైవజనులు పగడాల ప్రవీణ్ మృతి పై విచారణ వ్యక్తం చేసిన జడ డేనియేలు ప్రిన్స్



**విజయవాడ,మార్చి 25 (వార్తాప్రభ) :** ప్రముఖ దైవజనులు పగడాల ప్రవీణ్ అనుమానస్పద మృతి తీవ్ర బాధాకరమని విజయవాడ పాస్టర్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ జడ డేనియల్ ప్రిన్స్ అన్నారు. ఈ సందర్భంగా అజిత్ సింగ్ నగర్ లోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దైవజనులు పగడాల ప్రవీణ్ మృతిపై క్రైస్తవ యావత్తు సమాజానికి అనుమానాలు ఉన్నాయని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనపై స్పందించి పోలీస్ అధికారులకి నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని కోరారు. దైవజనులు పగడాల ప్రవీణ్ మృతి క్రైస్తవ యావత్ సమాజానికి తీరని లోటని తెలిపారు. ఇప్పటికే సంఘటన స్థలానికి క్రైస్తవ పెద్దలు మత బోధకులు, విశ్వాసులు వెళ్లి పరిశీలించారని, వారికి అనుమానాలు ఉన్నాయని పోలీసులకు ఫిర్యాదు చేశారనీ పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు పరిశుద్ధాత్మ దేవుడు తోడుగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

# బాలబాలికలకు రక్షణగా పోక్సో చట్టం..

● అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్క్లాస్ మేజిస్ట్రేట్ గాయత్రి



**గుడివాడ,మార్చి 25 (వార్తాప్రభ) :** బాలబాలికలకు రక్షణగా పోక్సో యాక్టు పనిచేస్తుందని, కావున పోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలని అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి పి. గాయత్రి గారు విద్యార్థులకు సూచించారు. గుడివాడ నియోజకవర్గ పరిధిలోని గుడ్లవల్లేరు మండలం అంగలూరు గ్రామం పరిధిలోని డైట్ కాలేజ్ లో గుడివాడ మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. బాలబాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులు లేకుండా చేసేందుకు 2012లో కేంద్ర ప్రభుత్వం పోక్సో యాక్టు తెచ్చిందని తెలియజేశారు. పోక్సో చట్టం ప్రకారం పిల్లల పై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని, 18ఏళ్ల లోపు వయసు గల పిల్లల పై వేధింపులకు పాల్పడకుండా ఈ చట్టం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు ఎస్సై సత్యనారాయణ, ఉపాధ్యాయనీలు, వార్డెన్లు మరియు విద్యార్థునీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ధీర్ఘకాలిక శారీరక నొప్పులపై అవగాహన సదస్సు..

● తేదీ : 26 మార్చి 2025 సాయంత్రం గం॥ 5:30 ని॥లకు

● వేదిక : జి.వి.పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాల్, మీ సేవా దగ్గర, రాజేంద్రనగర్ 4వ లైన్, గుడివాడ

**గుడివాడ,మార్చి 25 (వార్తాప్రభ) :** ఆధునిక ఆర్థోపెడిక్ మాన్యువల్ థెరపీ ద్వారా దీర్ఘకాలిక నొప్పిని అర్థం చేసుకోవడం మరియు తగ్గించుకోవడం అనే అంశంపై రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారీ ఆధ్వర్యంలో అవగాహన సెమినార్ను నిర్వహిస్తున్నామనీ క్లబ్ ప్రెసిడెంట్ టి.ఎన్.రాజశేఖర్, సెక్రటరీ జి. కిరణ్బాబు లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత ఆర్థోపెడిక్ మాన్యువల్ థెరపిస్ట్ డా॥ వి.ప్రేమ్ కుమార్ గారు దీర్ఘకాలిక నొప్పి యొక్క కారణాలు, బయోమెకానిక్స్ యొక్క ప్రాముఖ్యత మరియు సమర్థవంతమైన చికిత్సా విధానాలపై విలువైన సమాచారాన్ని అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సెమినార్ను ఈనెల 26వ తేదీ (బుధవారం) సాయంత్రం గం॥ 5:30 నిమిషాలకు గుడివాడ -రాజేంద్రనగర్ 4వ లైన్ లోని మీ సేవా దగ్గర జి.వి.పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాల్ నందు జరుగుతుందని తెలియజేశారు. కావున పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవగాహన సదస్సుకు హాజరై.. నొప్పి నివారణ మరియు సమగ్ర ఆరోగ్యంపై నిపుణులందించే సమాచారాన్ని గ్రహించి ఉపయోగించుకోగలరని రాజశేఖర్, కిరణ్బాబు లు కోరుతున్నారు.

# ఈనెల 28న గుడివాడ లో"జాబ్ మేళా" - డిస్ట్రిక్ట్ కలెక్టర్ డి.కె. బాలాజీ

**గుడివాడ,మార్చి 25 (వార్తాప్రభ) :** నైపుణ్యాల అభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను 28వ తేది (శుక్రవారం) గుడివాడ లోని "కె.బి.ఆర్. గవర్నమెంట్ ఐటిఐ కళాశాల" నందు "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు డిస్ట్రిక్ట్ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ శ్రీ డి.కె. బాలాజీ, ఐఏఎస్ గారు తెలియజేసారు. ఈ జాబ్ మేళాలో, టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, పేటిఎమ్, మోహన్ స్పింటెక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి. విక్టర్ బాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎతీ. పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు టెన్త్, ఐటిఐ (ఫిట్టర్), ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన 18 నుండి 30 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపిక అయిన వారికి ఆసక్తికర వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, మార్చ్ 28న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి మరియు తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్ నందు తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, పాన్ మరియు సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని, మరిన్ని వివరాలకు 96666 54641, 98488 19682 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# గుడివాడ వాకర్స్ చే టి బి నివారణపై అవగాహన సదస్సు




**గుడివాడ,మార్చి 25 (వార్తాప్రభ) :** గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన సోమవారం ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా ప్లకార్డ్సును ప్రదర్శించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు డి వి సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో టి బి వ్యాధి సోకిన వారి మరణాలు ఎక్కువగా ఉండేవని ప్రస్తుతం అధునాతన వైద్యం అందుబాటులోకి వచ్చిన తదుపరి వైద్యుల పర్యవేక్షణలో పౌష్టికాహారాన్ని తీసుకున్నట్లయితే టి బి వ్యాధిని కొద్దిరోజుల్లోనే నయం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ లక్ష్మీనారాయణ రెడ్డి, ట్రెజరర్ చలువాది మోహన్ రావు, చిన్నం గంగాధర్ రావు, పామర్తి కేశవరావు, బత్తిన శ్రీనివాస్, చక్కా సుబ్బారావు, జిల్లా ట్రెజరర్ నారాయణరెడ్డి, మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

**తారకరామా వాకర్స్ క్లబ్ వారీ ఆధ్వర్యంలో.. :** ప్రపంచ టీ బి దినోత్సవం సందర్భంగా తారకరామా వాకర్స్ క్లబ్ గుడివాడ అధ్యక్షులు మెరుగుమాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలు అవగాహన నిమిత్తం ప్లకార్డుల ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు మెరుగు మాలమాల బ్రహ్మయ్య మాట్లాడుతూ పొగాకు వినియోగం తగ్గించి కాలుష్యాన్ని నివారించి ప్రజలను ఆరోగ్యవంతులుగా చేయటం మన కర్తవ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరమాచినేని శైలజ, కొలుసు శ్రీనివాసరావు, బత్తిన శ్రీనివాసరావు, ఘంటసాల రామకృష్ణ వరప్రసాద్, సిహెచ్ సుబ్రహ్మణ్యం, చెక్కా తాతారావు, వై కృష్ణారావు, చిన్నం గంగాధరరావు, పి నాంచారయ్య హాజరయ్యారని కార్యదర్శి బి రాధాకృష్ణ తెలిపారు.

**మహారాజశ్రీ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, విజయవాడ**

ఐ పి 76/ 2024

పెరుమాళ్ళ రాజేష్ బాబు.. -----పిటీషనర్

వర్సెస్

1.కోట వెంకట శివ లక్ష్మీ నరసింహా రావు S/o వెంకట రామ గోపాలకృష్ణ, డోర్ నెంబర్ 24-14-57, కుందేటి వారి వీధి, గాంధీ నగర్ విజయవాడ-3

2. పందిరి బాబురావు S/o అప్పారావు , డోర్ నెంబర్ 1-4/7 - 12A అండమాను బ్రహ్మయ్య వీధి, విద్యాధరపురం, విజయవాడ.

------ రెస్పాండెంట్స్

ఒకటో ప్రతివాది గారు వాది గారికి ఇవ్వాల్సిన బాకీ రూపాయలు ఇవ్వకపోగా వాదికి ఇవ్వవలసిన బాకీని రాబట్టు కొనకుండా చేద్దామని లాలూచీగా షెడ్యూల్ దాఖలా ఆస్తిని రెండో ప్రతి వాది పేరు మీద నామమాత్రంగా చెల్లని దస్తావేజును రాయించి రిజిస్టర్ చేయించారు కావున దానిని రద్దు పరచాలని, ఒకటవ ప్రతివాదిని ఇన్సాల్వెంట్ గా డిక్లేర్ చేయాలని కోరుతూ పై నెంబర్ క్రెడిటార్ ఐ పి.దాఖలు చేయగా ప్రతివాదుల నోటీసు నిమిత్తం 28. 3. 2025 తేదీకి శ్రీ కోర్టు వారు వాయిదా వేశారు కనుక ప్రతివాదులకి ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో ఆరోజు ఉదయం 10. 30 నిమిషాలకి శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని హాజరై తెలుపుకొనగలరు కావున తెలియజేయడమైనది.

**షెడ్యూలు:-**

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ విద్యాధరపురం మిథిలా నగర్ లోని ఆర్ఎస్ నెంబర్ 13/2 లోని 200 చదరపు గజముల ఆస్తిలో 66.66 చదరపు గజముల స్థిరాస్తికి

**హద్దులు: ఐటెం నెం : 1**

తూర్పు : ఆర్ కుమారి గారి ఆస్తి, దక్షిణం :18 ఫీట్ రోడ్డు, పడమర : ఎస్ ప్రకాష్ రావు గారు ఇరుకులకు అమ్మిన ఆస్తి, ఉత్తరం : ఇతరుల ఆస్తి.

**ఐటెం నెం: 2**

పై తెలిపిన 200 చదరపు గజాల స్థలంలో నిర్మించిన "శ్రీ సదన్"పేరుతో నిర్మించిన గ్రూప్ హౌస్ లో లో మొదటి అంతస్తుకి అనగా 1660 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా గలిగి అందులోని ఎమినిటీస్తో **సహ హద్దులు:**

తూర్పు: బాల్కనీ లిఫ్ట్ & స్టైయిర్ కేసు, దక్షిణం: ఓపెన్ టు స్కై పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

**ఇట్లు : వేముల హజరత్తయ్య గుప్తా**
**వాది తరపు న్యాయవాది**
**స్వామి వీధి, గాంధీ నగర్, విజయవాడ -3. సెల్: 9848122167.**

# 70 మంది నిరుపేదలకు వస్త్రాలు పంపిణీ..



**పెనుగంచిప్రోలు, మార్చి 25 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని ముచ్చింతాల గ్రామం లో కోలకాని బాలస్వామి, దేవకరణమ్మ జ్ఞాపకార్థం సందర్భంగా కోలకాని బాలస్వామి, దేవకరుణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో... వారి కుమారులు రెవ ఫా. కోలకాని మరియన్న, కోలకాని యోబు ముచ్చింతాల గ్రామంలో సుమారు 70 మంది పైగా నిరుపేదలకు వస్త్ర దాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు, వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమంలో వారి మనవళ్ళు రెవ ఫా కోలకాని జయపాల్ రాయ్ , క్రాంతి కుమార్ , కరణ్ రాయ్, మనవరాలు మేరి సౌజన్య, అల్లుడు చైతన్య తేజ ముచ్చింతాల విచారణ కర్తలు కామ క్రీస్తు రాజు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా కామ్రేడ్ బాపనయ్య 47వ వర్ధంతి



**కంకిపాడు,మార్చి 25 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన పెంకిపాడులోని సిపిఎం పార్టీ కంకిపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండేపూడి నాగభూషణరెడ్డి భవన్ లో కామ్రేడ్ గుంటూరు బాపనయ్య 47వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. , దీనిలో భాగంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులుకామ్రేడ్ ఈడ. కోటేశ్వరరావు గుంటూరు. బాపనయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండలకార్యదర్శి టి. నరేష్ మాట్లాడుతూ కామ్రేడ్ గుంటూరు, బాపనయ్య తన జీవితమంతా పీడీత ప్రజా ఉద్యమాలకు అంకితం చేశారు అన్నారు. కామ్రేడ్ బాపనయ్య ప్రజలకోసం కష్టాలు పడుతూ ఉద్యమాలలో పోలీస్ లతో లాటిదెబ్బలు తింటూ జైలు జీవితం గడిపారు చల్లపల్లి జామిందారి బూపోరాటంలో అగ్రభాగననిలబడి పోరాటం చేసి పేదప్రజలకు భూములు పంపిణీ చేశారన్నారు. జమిందరీ విధానం రద్దు దున్నేవాడికే భూమి కోసం ఉవ్వేతున్న సాగిన పోరాటం లో పాల్గొన్నారు అన్నారు. అయన మూడు సార్లు ఎమ్మెల్యే గా ఒకసారి ఎమ్మెల్సీ గా పనిచేసిన ఆయన జీవితమంతా నిరుపేదగానే జీవించారు. నేటితరం అయన బాటలో నడుస్తూ అయన ఆశయాలు ముందుకు తీసుకెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండలకమిటి సభ్యులు వి. శివశంకర్, కుమారి,వి. జాన్ మోజెస్, నాయకులు ఎం. శ్రీనివాసరావు, కె. నాంచరయ్య తదితరులు పాల్గొన్నారు.

# హరిహర క్షేత్రం గట్టు పైన హనుమాన్ చాలీసా



**విస్సన్నపేట,మార్చి 25 (వార్తాప్రభ) :** స్వస్తిశ్రీ చంద్రమనేన క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శశిర రుతువు కృష్ణపక్షం మంగళవారం సం దర్భంగా హరిహర క్షేత్రమైన కొండ పర్వ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున( మల్లయ్య స్వామి) గట్టు పైన హనుమాన్ చాలీసా నిర్వహించినట్లు ఆలయ నిర్వహకులు సుగ్గల వెంకటేశ్వరరావు తెలియజేశారు. కొండపై వేంచేసి ఉన్న హరి స్వరూపుడైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి క్షేత్రంలో 108 పర్యాయాలు హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన చెప్పారు. భక్తిశ్రద్ధలతో పూజారి కార్యక్రమాలు అయిన అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారని మీడియా సమావేశంలో తెలియజేశారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం, మడక
## టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం. /2025** **తేది. 25.03.2025.**

కృష్ణాజిల్లా, పెడన మండలం, మడక గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.28.03.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 2) | స్వీపర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 3) | ట్యాంకు ఆపరేటర్ నిర్వహణ కోసం ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- జోగి వెంకటలక్ష్మి**
**సర్పంచ్**
**మడక గ్రామ పంచాయితీ**

**సం/- వార్త అనురాధ**
**కార్యదర్శి**
**మడక గ్రామ పంచాయితీ**

# పీఎం సూర్య ఘర్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోండి

- డీసీ చైర్మన్ పోతన స్వామినాయుడు




**పెడన,మార్చి 25 (వార్తాప్రభ) :** పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి ఒక్కరు సదివినియోగం చేసుకోవాలని గూడూరు గ్రామంలోని స్వయం సహాయక సంఘ సభ్యులను మంగళవారం డిసి చైర్మన్ పోతన స్వామి నాయుడు కోరారు. ఈనెల 31వ తారీకు లోపు నమోదు చేసుకున్న వారికి సబ్సిడీ ఉంటుందని బ్యాంకులో ఉన్న సౌకర్యం కూడా ఉందని తెలిపారు. సూర్య ఘర్ పథకాన్ని ఉపయోగించుకునే వారి ఇళ్లకు సోలార్ రూట్ టాప్ ప్యానెల్స్ అమర్చడం ద్వారా ప్యానెల్స్ సూర్యుడు వేడిని పీల్చుకోవడం వలన వాళ్ళ ఇల్లు చల్లగా ఉంటాయి.రూట్ టాప్ ప్యానల్స్ చుట్టూ చల్లటి గాలి ఉంటుందని తెలిపారు. వినియోగదారులు ఐదు నుండి ఆరు సంవత్సరాల లోపు మూలధనాన్ని వేయాన్ని తిరిగి పొందుతారని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు యువత కార్యదర్శి ఎన్ ఏ బేగ్, మండల విద్యుత్ ఏ ఇ రాజేష్ కుమార్ సోలార్ వెండర్ శ్రీధర్ ఏపీఎం రాజా గోవింద్ సీసీ క్రిష్టప్ప వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# గొల్లగూడెం గ్రామపంచాయతీలో ఆధార్ క్యాంప్

**ఆగిరిపల్లి, మార్చి 25 (వార్తాప్రభ) :** ఆధార్ క్యాంపు నేటి నుండి 28 .3 .25 శుక్రవారం వరకు ఆగిరిపల్లి మండల పరిధిలో నెక్కలం గొల్లగూడెం గ్రామ సచివాలయంలో నిర్వహించబడును. ఈ ఆధార్ క్యాంపును ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవలసినదిగా ఎంపీడీవో ఆనంద్ బాబు తెలియజేశారు.

# విద్యార్థుల భవిష్యత్తు ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలి: ఆర్జెడి



**నూజివీడు,మార్చి 25 (వార్తాప్రభ) :** నూజివీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యాశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు క్లస్టర్ రీ ఆర్గనైజేషన్ సమావేశాన్ని నిర్వహించారు. కాకినాడ ఆర్జెడి జి నాగమ్మ మాట్లాడతూ న్యూ క్లస్చర్ ప్రపోజల్స్ కు సంబంధించి ఏ ఏ పాఠశాలు ఎస్ఎంసి వారి అనుమతి పొందినది, ఎస్ఎంసి వారి అనుమతి పొందలేదో మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు కూలంకషంగా వివరాలు తీసుకొని పిల్లల భవిష్యత్తుకోసం మనం ఒక అడుగు ముందుకు క్లస్టర్ లో ఆర్గనైజేషన్ కు సహకరించాలని చెప్పారు. అనంతరం జిల్లా విద్యా శాఖధికారి ఎం వెంకటలక్ష్మమ్మ మాట్లా డుతూ ప్రభుత్వం నిరంతరం విద్యార్థుల విద్యా ప్రగతి కోసం అహర్నిశలు కృషి చేస్తోందని వాటికోసం అనేక చర్యలు తీసుకుంటోందని మనం కుండా వాటిని అమలు చేయలన్నారు. ఈ సమావేశంలో నూజివీడు డివిజన్ ఉపవిద్యాశాఖాధి కారి శ్రీ M. సేవ్య, DCEB చైర్మన్ శ్రీధర్, సెక్రటరీ సర్వేశ్వరరావు, ASO రమేష్, ఆరు మండలాల విద్యా శాఖధికారులు, ప్రధానోపాధ్యాయులు, SMC ఛైర్మను పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను బకాయి ఉన్న వారికి ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్

**అమరావతి,మార్చి 25 (వార్తాప్రభ) :** ఆస్తి పన్ను బకాయి ఉన్న వారికి ఏపీలోని కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పన్ను బకాయిదారులకు రాయితీ ప్రకటిస్తూ మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెలాఖరులోగా పన్ను చెల్లించేవారికి వడ్డీ బకాయిల్లో 50 శాతం రాయితీ ప్రకటిస్తూ జీవో విడుదల చేసింది. ప్రజల నుంచి పెద్ద సంఖ్యలో వినతులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. ఈ నిర్ణయంతో కోట్లాది రూపాయల బకాయిలు వసూలు అవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ నిర్ణయంతో పన్ను బకాయి పడ్డవారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం, తుమ్మలపాలెం
## టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం.నిల్/2025** **తేది. 25.03.2025.**

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, తుమ్మలపాలెం గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.27.03.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 2) | ట్యాంకు ఆపరేటర్ పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- కోడె రేణుకా దేవి**
**సర్పంచ్**
**తుమ్మలపాలెం గ్రామ పంచాయితీ**

**సం/- ఎ.మణి**
**కార్యదర్శి**
**తుమ్మలపాలెం గ్రామ పంచాయితీ**

# నూజివీడు మండలంలోని పలు గ్రామాల్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు అవగాహన కార్యక్రమం..



**నూజివీడు,మార్చి 25 (వార్తాప్రభ) :** నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నూజివీడు మండలంలోని పలు గ్రామాల్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఏలూరు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బి శ్రీలత, అసిస్టెంట్ కమిషనర్ నాగ ప్రభు కుమార్ లు ఏలూరు జిల్లా డిస్ట్రిక్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్ అవులయ్య ఆదేశాల మేరకు నూజివీడు మండలంలోని పోతురెడ్డిపల్లి, దేవరగుంట,జంగంగూడెం, గొల్లపల్లి, మీర్జాపురం, మర్రిబందం గ్రామాలలో నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ కోసం ప్రభుత్వం నూతనముగా ప్రవేశ పెట్టిన నవోదయం 2.0 అనే కార్యక్రమము ను బాగముగా పోతురెడ్డిపల్లి, దేవరగుంట,జంగంగూడెం, గొల్లపల్లి, మీర్జాపురం, మర్రిబందం గ్రామాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ గ్రామ సభలలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి, ఈ కమిటీల ద్వారా గ్రామాలలో ఎవరైనా నాటు సారాయి తయారు చేసినా, అమ్మినా, రవాణా చేసినా, వారి వివరాలు తెలియజేస్తామని, పోతురెడ్డిపల్లి, దేవరగుంట,జంగంగూడెం, గొల్లపల్లి, మీర్జాపురం, మర్రిబందం గ్రామాలను నాటు సారాయి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ఈ గ్రామ కమిటీ లక్ష్యమని నిర్ణయించినట్లుగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ.మస్తానయ్య తెలిపినారు. అనంతరం గ్రామాలలో నాటు సారాయి రహిత ప్రచార రథం ద్వారా గ్రామాలలో ప్రచారం చేయడం జరిగింది.

# చేనేతలకు 365 రోజుల పనే లక్ష్యం

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
- చేనేతలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం
- త్వరలో మరిన్ని చేనేత ఎగ్జిబిషన్లు
- ఎగ్జిబిషన్ల ఏర్పాటుతో చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయన్న మంత్రి
- మంత్రి సవితకు నేతన్నల ధన్యవాదాలు
- ఎగ్జిబిషన్ల నిర్వహణతో రోజూ మాకు పని దొరుకుతోందని వెల్లడి





**విజయవాడ,మార్చి 25 (వార్తాప్రభ) :** నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. నగరంలోని ఓ కల్యాణమండపంలో చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాళ్లను మంగళవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. చేనేత వస్త్రాల అమ్మకాల కోసం రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాల్లోనూ ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రాబోయే ఉగాది సంబరాల నేపథ్యంలో విజయవాడలో చేనేత ఎగ్జిబిషన్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ లో రాష్ట్రానికి చెందిన పొందూరు, ఉప్పాడ, అంగర, పులగర్త, బందరు, మంగళగిరిచీరలు, డ్రెస్ మెటీరియల్స్ చీరాల చీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ వెంకటగిరి, ధర్మవరం మదనపల్లి ఏమిగనూరు, గద్వాల్, కంచిపురం, పోచంపల్లి శారీల స్టాళ్లతో పాటు తెలంగాణ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, జమ్మూ కశ్మీర్, బీహార్, జార?ండ్, ఉత్తరప్రదేశ్ కు చెందిన నేతన్నలు 89 స్టాళు ఏర్పాటు చేశారన్నారు.

**నేతన్నలకు ఇచ్చిన హామీల అమలు..** నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించాలన్న లక్ష్యంతో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేనేతలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చిన విధంగా మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు.

**త్వరలో మరిన్ని ఎగ్జిబిషనన్లు..** చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా రానున్న రోజుల్లో మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని మంత్రి సవిత తెలిపారు. రాబోయే తెలుగు సంవత్సర పండగను దృష్ట్యా ప్రజలందరూ సంప్రదాయానికి ప్రాధాన్యమిస్తూ చేనేత వస్త్రాలు ధరించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

**రోజూ మాకు పని దొరుకుతోంది : నేతన్నల హర్షం..** అనంతరం చేనేత వస్త్రాలు, హ్యాండీ క్రాఫ్ట్ స్టాళ్లను సందర్శించారు. ఏ రాష్ట్రం నుంచి వచ్చారు...ఏయే వస్త్రాలు అమ్మకాలకు పెట్టారు..? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మికులు... మంత్రి సవితతో మాట్లాడుతూ, తరుచూ ఎగ్జిబిషన్లు నిర్వహించడంపై ధన్యవాదాలు తెలిపారు. ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం వల్ల చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయని, రోజూ పని దొరుకుతోందని, దీంతో తమకు ఆదాయం పెరిగిందని స్టాళ్లు నిర్వాహకులు ఆనందం వెలిబుచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తమకు మంచి రోజులు ప్రారంభమయ్యాయని నేతన్నలు ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, అబద్ధయ్య, పలువురు డైరెక్టర్లు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, జాయింట్ డైరెక్టర్ కన్నబాబు, ఆప్కో జీఎం రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం

-ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు




**అనకాపల్లి ,మార్చి 25 (వార్తాప్రభ) :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాజీలేని పోరాటం చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు అన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ అనకాపల్లి జిల్లా సర్వసభ్య సమావేశం మంగళవారం పట్టణంలోని తాటికొండ నూకయ్య శెట్టి మెమోరియల్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్కింగ్ జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత అత్యంత కీలకమైనదన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. జర్నలిస్టులకు వైద్యం, బీమా సదుపాయాల విషయంలో ప్రభుత్వాలు అలసత్వం చూపడం తగదన్నారు. అలాగే , జర్నలిస్టులకు చిరకాల కలగా ఉన్న సొంతింటిని ఈ ప్రభుత్వమైనా సాకారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫెడరేషన్ అవిరాళ కృషి వల్లే గత ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం జీవో ఇచ్చిందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని పునరుద్ఘాటించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు/ఇళ్ల కోసం ప్రత్యేక కార్యాచరణతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు కొండబాబు మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ఫెడరేషన్ పనిచేస్తోందన్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ, వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను త్వరలోనే కూటమి పెద్దల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇప్పటికే పలుమార్లు పలువురు ప్రభుత్వ పెద్దలకు విజ్ఞాపనల రూపంలో అందజే శామన్నారు. త్వరలోనే ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దలను కలుస్తామని చెప్పారు. ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు పి.నారాయణ మాట్లాడుతూ, జర్నలిస్టులకు అండగా నిలిచే సంఘం ఏపీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని చెప్పారు. విశాఖ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, మన్యం పార్వతీపురం జిల్లా కన్వీనర్ ధవళేశ్వరపు రవికుమార్ మాట్లాడుతూ, వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై నిబద్ధతతో పోరాడుతున్న సంఘం ఫెడరేషన్ మాత్రమేనని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం రెండు దశాబ్దాలుగా కృషి చేస్తోందన్నారు. ఇటీవల కాలంలో జర్నలిస్టులపై జరిగిన దాడుల ఘటనల్లో బాధితులకు అండగా ఫెడరేషన్ ఉద్యమించిన తీరే ఇందుకు తార్కాణ మన్నారు. అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఈశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బి.వెంకటేష్, విశాఖ జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసరావు, డిప్యూటీ సెక్రటరీ ఎ.సాంబశివరావు, ఉపాధ్యక్షులు ఆనంద్, సంయుక్త కార్యదర్శి జి.రాంబాబు, బ్రాడ్ కాస్టింగ్ అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వరరావు,మదన్, స్మాల్ పేపర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్, అనకాపల్లి జిల్లాకు చెందిన ఫెడరేషన్ సభ్యులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం అనకాపల్లి జిల్లా ఫెడరేషన్, బ్రాడ్ కాస్టింగ్ అసోసియేషన్ కార్యవర్గాల ఎన్నిక జరిగింది.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188